ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 24, అక్టోబర్ 2024 16 పేజీలు





## ఒకటి రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలనున్నాయి

ప్రధాన నాయకులపైన చర్యలు తప్పవు

ఆధారాలతో సిద్ధమైన ఫైళ్లు

జాతీయ తెలుగు చానెల్ ఇంటర్వ్యూలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2వ పేజీలో...

# తలుపు తట్టి.. సాయం అందించి

వరద బాధితులకు మంత్రి పొంగులేటి ఆపన్నహస్తం

పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఇంటికి రూ.5వేల నగదు సాయం

వస్తు రూపేనా మరో 5 వేలు

మొత్తం రూ.4.50కోట్ల సహాయం

ప్రభుత్వ సాయంతో సమాంతరంగా బాధితులను ఆదుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : బాధితులు ఎవరైనా.. వారు ఏ స్థితిలో ఉన్నా... సాయం అందించి ఆదుకోవాలనేదే ఆయన నైజం.. పార్టీ ఏదైనా సమస్యఎంత పెద్దదైనా అక్కున చేర్చుకుని వారి కళ్లలో నీళ్లు తుడిచి ఆకుటుంబంలో ఆనందం నింపడమే ఆయనకు తెలిసిన విద్య.. ఆయనే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి ముఖ్యంగా మున్నేరు వరద ఉధృతికి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన వేలాది మంది పాలేరునియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి వారికి నూతన జీవితాన్ని ప్రసాదించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాయం చేయడంలో తన మార్క్ చాటుకు న్నారు.










9లో..




# శభాష్.. పోలీస్

అక్రమ రవాణాను అరికట్టేందుకు సంచలన నిర్ణయం

ఇసుక, గంజాయి, పీడీఎస్ బియ్యం, జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రంగం సిద్ధం

చెక్‌పోస్టుల్లో షిఫ్టుల వైజ్‌గా ఎస్సై స్థాయి అధికారులకు విధుల కేటాయింపునకు నిర్ణయం

జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన జిల్లా పోలీసుల నిర్ణయం

"కనిపించే మూడు సింహాలు చట్టానికి... న్యాయానికి.. ధర్మానికి ప్రతీకలైదే... కనపడని నాలుగో సింహమే పోలీస్... పోలీస్..." అనేది మనం సినిమాలో వినే పవర్‌ఫుల్ డైలాగ్ అయినా కానీ అదే ఇప్పుడు నిజమవుతోంది... జిల్లాలో పోలీసులు తీసుకుంటున్న సంచలన నిర్ణయాలు ఇప్పుడు చర్చనీయాం శమవుతోంది. పోలీసులు చేపడుతున్న చర్యలు, జిల్లాలో అక్రమ రవాణాను అరికట్టేందుకు వారు తీసుకున్న నిర్ణయాలతో జిల్లా ప్రజలు శభాష్ పోలీస్ అంటూ కితాబివ్వాల్సిందే... ఎందుకంటే పోలీసుల సంచలన నిర్ణయం తీసుకోవడం పాటు దాన్ని అమలు చేసేందుకు రంగం కూడా సిద్ధం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మదిలో మెదిలిన ఆలోచన ఇప్పుడు అందరికీ ఆమోదయోగ్యంగానే ఉన్నట్లు కనిపిస్తోంది.

భద్రాచలం, ప్రభాతవార్త:

జిల్లాలో అక్రమ రవాణా, ఇసుక, పీడీఎస్ బియ్యంతో పాటు జంతువుల అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. పోలీసులు ఎంత పటిష్టమైన చర్యలు తీసుకున్నా కానీ ఏదో ఒక రూట్‌లో జిల్లా నుంచి దాటిపోతున్నాయి. ఎస్పీ ప్రత్యేక నజర్ పెట్టారు. పోలీసులను, సిబ్బందిని అలెర్ట్ చేసినా కానీ ఏదో ఒక విధంగా గంజాయి గుప్పు మంటోంది. అయినా కానీ గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపి చాలా వరకు నియంత్రించినా

2వ పేజీలో...

2లో..



## విద్యుత్ శాఖలో అవినీతి అధికారి

- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- రూ. 26 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం
- అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు...

వార్త ఎఫెక్ట్



16వ పేజీలో...

## మాయమైన పైపులపై విచారణ

ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇసి కృపాకర్ రెడ్డి ఆదేశాలు

విచారణ అధికారిగా ఎస్సీ నరేందర్‌రెడ్డి

వార్త కథనాలకు స్పందన

సత్తుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

# ఐటిడిఏ అల్లకల్లోలం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఐటిడిఏ నిర్వాకంతో అధికార కాంగ్రెస్ ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటున్నది. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రధాన మండలాలైన అశ్వారావుపేట-దమ్మపేట-ముల్కలపల్లి ల్లో ఈ శాఖ పైసా విదల్చకపోవడంతో పరిస్థితి దయనీయంగా తయారైంది.

2వ పేజీలో...



మెచ్చా తెచ్చిన మంజూరీలకు దిక్కేది

పేట నియోజకవర్గంలో ఎక్కడి పనులు అక్కడే

చేసిన వాటికి పైసా లేక కాంట్రాక్టర్ల విలవిల

ముల్కలపల్లి ఉదంతం తీవ్రతకు అద్దం పడుతున్నది

రూ.17కోట్లకు పైగా విలువైన అభివృద్ధికి ఆటంకం

అధికార కాంగ్రెస్‌పై తారాస్థాయికి చేరిన వ్యతిరేకత

# శభాష్... పోలీస్...

**(మొదటి పేజీ తరువాయి..)**

కానీ అక్రమార్కుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. దీంతో వారు యధేచ్చగా అక్రమ రవాణా చేస్తున్నారు.

**– అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే...**

అక్రమార్కులు సినిమాలను ఖచ్చితంగా ఫాలో అవుతారని గతంలో జిల్లాలో జరిగిన ఒక సంఘటన చెప్పకనే చెప్తోంది. పుష్పా సినిమాలో హీరో ఎర్రచందనం కలపను తరలించేందుకు ఏ విధంగా మార్గాల్లో వెతికారో... అలాగే అక్రమార్కులు కూడా గంజాయి అక్రమ రవాణాను చేపట్టారు. వెరసీ పోలీసులకు పట్టుబడ్డారు. పేషెంట్లను తరలించే అంబులెన్స్‌లో గంజాయిని తరలిస్తూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని రామవరం ప్రధాన రహదారిపై ఆగిపోవడంతో యువకులు సాయం పట్టారు. వారికి డౌట్ వచ్చి చూడగా అందులో గంజాయి ఉండటంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చూసి షాక్ అయ్యారు. అంబులెన్స్‌లో కూడా గంజాయి తరలిస్తారా అంటూ ప్రజలు అవాక్కయ్యారు. అదే విధంగా కారులో, ఆర్టీసీ బస్సులు, బైక్‌లు ఇలా ఒకటికాదు రెండు కాదు వారికి ఏ ఐడియా వస్తే అలానే గంజాయిని తరలించేందుకు మార్గాలు వెతుక్కుంటున్నారు. దీనికి ఒక చెక్ పడనుంది. పోలీసులు తీసుకున్న నిర్ణయంతో జిల్లాలో అక్రమ గంజాయి రవాణా పూర్తిగా నియంత్రణ కానున్నట్లు తెలుస్తోంది.

**– అక్రమ రవాణాను అరికట్టేందుకు సంచలన నిర్ణయం**

ఇతర రాష్ట్రాలకు బార్డర్‌గా ఉన్న చెక్‌పోస్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలోకి వచ్చే రహదారుల వద్ద కూడా పోలీసులు నిఘా ఏర్పాటు చేస్తున్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు భద్రాచలం చెక్‌పోస్టు వేదికగా ఇసుక, గంజాయి, పీడీఎస్ బియ్యం, జంతువుల అక్రమ రవాణా అరికట్టేందుకు రంగం సిద్ధమైంది. చెక్‌పోస్టు వద్ద జిల్లాకు సంబంధించిన సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు షిఫ్టుల వారీగా విధులను నిర్వహించాలని ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల భద్రాచలం చెక్‌పోస్టు వేదికగా అనేక అక్రమ రవాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎప్పుడూ లేని విధంగా జిల్లా పోలీసులు ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది. ఇకపై జీరో దందా ఇసుక రవాణాకు చెక్ పడనుంది. కాసులకు కక్కుర్తి పడి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్న కొంతమంది కిదిస్థాయి సిబ్బంది ఆగడాలకు చెక్ అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# విద్యుత్ శాఖలో అవినీతి అధికారి

**పాల్వంచ క్రైం, అక్టోబర్ 23 – ప్రభాతవార్త:**

లంచం.. లంచం.. ఇప్పుడు ఈ పదం కామన్ అయిపోయింది.. ఎందుకంటే ప్రభుత్వ అన్ని శాఖల్లోని అధికారులు ఎక్కడో ఒకచోట ఏదో ఒక విధంగా లంచం తీసుకుంటూనే ఉన్నారు. అసలు ఈ శాఖలో లంచం తీసుకోవడం లేదు... ఆ శాఖలో తీసుకుంటున్నారే మాటే లేదు... ఇప్పుడు అన్ని శాఖల్లో ఇదో కొత్త ట్రెండ్ అయిపోయింది. ఎందుకంటే మొన్న పోలీస్‌శాఖలో లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులు... నిన్న హార్టికల్చర్ శాఖలో... ఇప్పుడు విద్యుత్‌శాఖలో ఇలా అన్ని శాఖల్లో కిందిస్థాయి సిబ్బంది నుంచి పై స్థాయి అధికారుల వరకు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. పాల్వంచలో విద్యుత్‌శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జినుగు నాగరాజు రూ.26 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు గ్రామానికి చెందిన గుగులోత్ నాగరాజు నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టాడు. అయితే ఇంట్లో పనులు పూర్తి కాకపోవడంతో అవసరాల కోసం తన పక్కనే ఉన్న మామయ్య ఇంటి నుంచి కరెంట్ సరఫరా తీసుకొని వినియోగిస్తున్నారు. అయితే ఇది గమనించిన లైన్ ఇన్‌స్పెక్టర్ జినుగు నాగరాజు వెంటనే అక్కడికి వెళ్లి అతన్ని బెదిరించారు. నీపై కేసు నమోదు చేసి జరిమానా విధిస్తానని భయపెట్టాడు. కేసు లేకుండా ఉండాలంటే తనకు రూ.65 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు బ్రతిమిలాడి రూ. 26 వేలు ఇస్తానని ఒప్పుకున్నాడు. తనకు లంచం ఇవ్వడం ఇష్టంలేక ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు బాధితుడు నాగరాజు సదరు లైన్ ఇన్‌స్పెక్టర్‌కు డబ్బులు ఇస్తానని ఫోన్ చేసి పాత పాల్వంచలోని అంబేద్కర్ సర్కిల్‌కి రమ్మన్నాడు. వెంటనే అక్కడికి వచ్చిన లైన్ ఇన్‌స్పెక్టర్‌కు బాధితుడు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని స్థానిక సబ్ స్టేషన్‌కు తీసుకొని వెళ్లి పంచుల సమక్షంలో ఏసీబీ నాంస్ ప్రకారం అన్ని కార్యక్రమాలు పూర్తి చేశారు. లైన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తలరించినట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ మీడియాకు తెలిపారు.

# ఐటిడిఏ అల్లకల్లోలం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాది సమీపిస్తున్నా ఎక్కడిపనులు అక్కడే. "అనవసరంగా వీళ్ళని గెలిపించి నెత్తిమీదకు తెచ్చుకున్నామంటూ" ప్రజానీకం నొసలు చిట్లిస్తున్నది. రూ.7కోట్లకు పైగా విలువైన ప్రజాహిత పనుల ప్రగతి అంగుళం ముందుకు సాగడంలేదు. మెచ్చా నాగేశ్వరరావు తన ఎంఎల్ఏ పదవీకాలాంతాన మంజూరు తెచ్చిపెట్టారు. అశ్వారావుపేట మండలంలో జడ్‌టి రోడ్‌నుంచి గంగారం, నారంవారిగూడెం-గుర్రాలచెర్వు, రెడ్డిగూడెం-సుద్దగోతులగూడెం, మల్లాయగూడెం-జగన్నాథపురం, దిబ్బగూడెం-తాటినాగులగుంపు, నందిపాడు-కొమరంవారిగుంపు, ఆర్‌అండ్‌బిరోడ్-బిల్లుడుగూడెం, నందమూరినగర్-పేటమాలపల్లి..ఈ గ్రామాల మధ్యన బిటి రహదారుల నిర్మాణానికి ఆనాడు మెచ్చా గ్రాంటు ఇప్పించారు. అదేవిధంగా ఇక దమ్మపేట మండలంలో గమనిస్తే, నాచారం ఊళ్ళో నుంచి రామానగరం, తాటిసుబ్బన్నగూడెం-గట్టుగూడెం, కొమ్ముగూడెం-లింగాలపల్లి, గంగులగూడెం-గుత్తావారిగూడెం, మల్లారం కాలనీ-సాయనరావుపాలెం, పెదగొల్లగూడెం(మెటల్‌రోడ్), మరికొన్ని సిసి రహదారుల నిర్మాణానికీ మంజూరు ఆనాడే వచ్చింది. ఇవన్నీ పేరుకే మొదలయ్యాయి. బిటి రహదారుల విషయంలో 9అంగుళాల వెట్‌మిక్స్ (30-40 ఎంఎంల మెటల్‌బేస్‌తో) మాత్రం వేశారు. నాణ్యత..ప్రస్తుత వీటి దుస్థితి ఈ అంశంమీద తరువాతి ఎపిసోడ్‌లో చర్చించుకుందాం. ప్రస్తుతానికి నిధుల విడుదలలో జరుగుతున్న నిర్లక్ష్యం వరకే పరిమితమవుదాం. గడచిన ఎన్నికల సమయంలో ఈ పనులన్నీ లాంఛనంగా మొదలైనా ఇంతలోనే పోలింగ్-ప్రభుత్వ మార్పిడి అంతా జరిగిపోయింది. ఈ వార్త మొదట్లో ప్రస్తావించుకున్నట్లుగా కాంగ్రెస్ వచ్చి ఏడాదికావస్తున్నది. ఇంతదాకా ఎవరికీ నయాపైసా నిధులు విదల్చలేదని స్వయంగా ఐటిడిఏ ఇంజనీర్లే వాపోతున్నారు. చేసిన కాస్త పనికి కూడా ఎంతోకొంత పార్ట్‌పేమెంట్లు లేకపోతే ఈ వర్కుల గతి అధోగతి కాకతప్పదంలేదని వారు ఆందోళన పడుతున్నారు. ఏ కా ంట్రాక్టరూ బ్యాలెన్స్ వర్క్ చేయడానికి సుముఖత చూపడంలేదు. వెట్‌మిక్స్ పోర్షన్ పూర్తిచేసి ఇన్నినెలలు గడుస్తున్నందున, దానిపై వాహనాలు నిరంతరం ప్రయాణిస్తున్నందున ఎంత కాదన్నా.,చేసిన పని 2అంగుళాలకు పైగా డిస్టబ్ అవుతుందని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక ఏఈ ప్రభాతవార్తతో అన్నారు. అంటే మొదలెట్టినవి పాడవుతున్నాయని ఆయన చెప్పకనే చెప్పా రు. వీటిని సరిచేయడానికి మళ్ళీ కొత్త బడ్జెట్ ఇస్తారా, లేక కాంట్రాక్టర్లే నష్ట పోయి, తమ జేబుల్లోని నిధులు తీసి వాటికి పూర్వరూపం తెచ్చి త్యాగం చేస్తారా అంటే ఈ ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేరు. ఇదే అంశంమీద ప్రభాతవార్త తరువాతి సంచికల్లో లోతుగా అధ్యయనం చేస్తుంది. ఐటిడిఏ నేతృత్వంలోని సివిల్ వర్కులపై సమగ్ర నివేదికను అందిస్తుంది.

**ముల్కలపల్లి ఉదంతం కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెంచింది**

ఈ ఐటిడిఏ మంజూరీల వ్యవహారం ముల్కలపల్లి మండలంలో కార్చిచ్చుమాదిరి రగులుకున్నది. అధికార కాంగ్రెస్‌ని ఇరకాటంలోకి నెట్టింది. ముత్యాలంపాడు-జిన్నెలగూడెం, తాళ్ళపాయ-మంగలిగట్టు గ్రామాల మధ్యన అదే మెచ్చా నాగేశ్వరరావు హయాంలోనే మేజర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయి. ఒక్కోదాని నిర్మాణపు అంచనా విలువ ఏకంగా రూ.4.95కోట్లు. అంటే రెంటిమీదా ఇక్కడే రూ.10కోట్లన్నమాట. నేటిదాకా వీటి నిర్మాణం పూర్తికాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు వరదల సమయంలో బాహ్యప్రపంచంతో సంబంధబాంధవ్యాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో మొన్న దాదాపు 7గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగడం, రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించడం, కొందరిపై పోలీస్ కేసులు, అలజడి, ఇదంతా జరిగింది. ఎన్నికల సమయంలో కేవలం నెలవ్యవధిలోనే ఇవన్నీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చి, తీరా ప్రశ్నించిన వారిపై ఇలా కేసులు పడతారా అంటూ పెద్దఎత్తున నిరసనలు మొదలయ్యాయి. ఎన్నికల హామీలిచ్చినంత తేలిగ్గా అంత తక్కువ వ్యవధిలో ఇంతపెద్ద నిర్మాణాలు సాధ్యపడవు. కానీ 11మాసాలు దాటుతున్నప్పుడు ప్రజలు అడగడ ం న్యాయమేకదా. ఇందులో ఎవరివాదన వారికుంటుంది. వ్యవహారం ఇంత తీవ్రరూపం దాల్చడానికి, పరిస్థితిని అదుపులోకి తేవడానికి మరి అక్కడ ఆసమయంలో ఉన్న పరిస్థితుల వల్ల పోలీస్‌లకు అంతకన్నా మరోదారిలేకపోయీ ఉండొచ్చు. అది వేరే విషయం. కాకపోతే జరిగిన దాంట్లోని తీవ్రతను చెప్పడానికి మాత్రమే దీన్ని ప్రస్తావించడం జరిగింది. ఈ ఉదంతం అధికార కాంగ్రెస్‌కి అప్రదిష్టని ముటగట్టిపెట్టింది.

**బ్రిడ్జిల నిర్మాణాలు కొనసాగుతున్నాయి : ఎఈ సుబ్బరాజు**

దీనిపై దమ్మపేట-ముల్కలపల్లి మండలాల ఐటిడిఏ ఎఈ సుబ్బరాజు స్పందించారు. ఆరెండు గ్రామాల మధ్యన బ్రిడ్జిల నిర్మాణాల కొనసాగింపు మొదలయిందని, వరంగల్‌కి చెందిన భానోత్ రవి అనే కాంట్రాక్టర్ ఈ బాధ్యతలు చూస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే 5అడుగల వెడల్పుతో ఐరన్‌బ్రిడ్జిని తాత్కాలికంగా నిర్మించినప్పటికీ, వ్యవసాయ అవసరాలకు ఎరువులు పురుగుమందుల రవాణాకి అనుగుణంగా ట్రాక్టర్లు తిరగడానికి వీలుకావడంలేదని ప్రజలు నొచ్చుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి తొలివిడత గ్రాంట్ త్వరలో వస్తుందని ఆశిస్తున్నామని, అవి రిలీజ్ అయితే పనులు చకచకా ముందుకు నడుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే ఈ పరిస్థితులపై మాజీ ఎంఎల్ఏ మెచ్చా కూడా పెదవి విరిచారు. తాను కష్టపడి తెచ్చిన వర్కులకు ఈవిధంగా బడ్జెట్ ఇవ్వకుండా ఆపడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ముల్కలపల్లి పోలీస్ కేసుల ఉదంతాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

# ఒకటి రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలనున్నాయి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

దీపావళి రాకముందే రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ సంచలనాలు సృష్టించే పొలిటికల్ బాంబ్‌లను పేల్చేశారు. సియోల్‌లో హన్ నది పునరుజ్జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అక్కడ ఓ తెలుగు జాతీయ ఛానల్ ప్రతనిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి సుమారు 8 నుంచి ప్రధాన పాయింట్లలో ఈ చర్యలు ఉంటాయన్నారు. దీనికి సంబంధించి ఫైళ్లు పూర్తి సాక్ష్యాదారాలతో సిద్ధమయ్యాయని మంత్రి పొంగులేటి వివరించారు. సియోల్ నుంచి మరో 2రోజుల్లో హైదరాబాద్ చేరేసరికల్లా చర్యలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.కేవలం కక్ష్య సాధింపులా గాక పూర్తిగా ఆధారాలతో చర్యలు ఉంటాయని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. తొందరపడి ఎటువంటి ఆధారాలు లేకుండా వెళ్లబోమన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలు ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని భావించవద్దని వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముఖ్యంగా ఫైళ్ల సాయంతో ముందుకు వెళ్లబోతున్నామని సంచలనాలకు మంత్రి తెరతీశారు.

# ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ నిర్వహణకు పక్కా చర్యలు

**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

**సమగ్ర కులాల ఆర్థిక సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే**

**సమగ్ర కులాల స్థితిగతుల సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ సంబంధించి ఏర్పాట్లపై**

**జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

**ఖమ్మం,అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు.బుధవారం రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కమీషనర్ బాల మాయదేవితో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమగ్రకులాల స్థితిగతుల సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో చేపట్టిన సమీక్షకు, జిల్లా కలెక్టర్



ముజమ్మిల్‌ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ జరపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ సమగ్ర కులాల సర్వే చేపట్టిందన్నారు. కులగణన కేంద్రం పరిధిలో ఉందని తెలిపారు. బీసీలే కాకుండా మైనారిటీ ఎస్సీ,ఎస్టీ మొదలగు అన్ని కులాల సమగ్ర వివరాలకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా కమీషన్ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ జిల్లా ప్రజలు ఏ సమయంలో రావాలనే విషయమై షెడ్యూల్ నిర్ధారించి ఆ వివరాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. హైదరాబాద్‌లోని బిసి కమీషన్ కార్యాలయానికి అనేక వర్గాలు వచ్చి తమ అభిప్రాయాలను అందిస్తున్నారని, అదే విధంగా జిల్లాలో ఏ కులం, వర్గాల వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అనుభవాల ప్రకారం జిల్లాల బిసి సంక్షేమ అధికారులు ఒక నివేదికను కమీషన్‌కు అందించాలన్నారు. సంచార జాతులు నివసించే ప్రాంతాల్లో కూడా ప్రజాభిప్రాయ సేకరణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వివరణపై జిల్లాలోని ప్రజాప్రతినిధులకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు స్టేజిపై కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ 9లోపు సంపూర్ణ సమాచారం సేకరించాల్సి ఉంటుందనిఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఏ.శ్రీనివాస్, జిల్లా బిసి సంక్షేమ అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణ కేంద్రంలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్

క్రైమ్ ఖమ్మం ప్రభాతవార్త :

ఏదైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శిక్షణలో భాగంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో సివిల్, ఎఆర్ పోలీసులు, మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ ప్రాక్టీస్ బుధవారం నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో



వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతి భద్రతను ఎలా నియంత్రించాలన్న వాటిపై







మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి వివరించారు. తొలుత ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్‌మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ బుల్లెట్స్ ఫైరింగ్ చేయడం వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతి భద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటారు ? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్‌కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏసీపీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### బాణాసంచా దుకాణాల ముసుగులో

# డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు

## - అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు హెచ్చరిక

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 23, ప్రభాతవార్త

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమనిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్‌కుమార్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, విద్యుత్ శాఖ డిఇ తో కలసి బాణసంచా దుకాణదారులతో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్, మున్సిపల్, అగ్నిమాపక శాఖలు, విద్యుత్‌శాఖ నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్‌ఎక్స్‌టిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వచేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని





అన్నారు. దుకాణదారులు తప్పనిసరిగా తమ లైసెన్సులను రెన్యువల్ చేయించుకోవాలని చెప్పారు. బాణాసంచా దుకాణదారులు బకెట్‌లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైనా బాణాసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు.

నిబంధనలు :

టపాసుల దుకాణానికి ఆన్‌లైన్‌లో పోలీస్ కమీషనర్ కార్యాలయానికి అక్టోబర్ 25వ తేదీలోఉ దరఖాస్తు చేసుకోవాలి

టపాసుల దుకాణానికి నిర్దేశిత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. విద్యుత్,ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల ఎన్ఓసి అనుమతి తప్పనిసరి.

ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి.

ప్రతి దుకాణం వద్ద ఫైర్ ఎక్స్‌టెన్షనల్ (అగ్నిమాపక పరికరాలు) తప్పనిసరిగాఉంచాలి.

200 లీటర్ల వాటర్ బ్యారల్ ఉంచాలి. నాలుగు ఇసుక, బకెట్లు ఏర్పాటు చేసుకోవాలి ఆరు నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి.

దుకాణంలో పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు.

ల్యాంప్‌లు, పెట్రోమ్యాక్స్‌లు దుకాణాల వద్ద ఉంచరాదు. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి.

దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి.

గోదాం ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలి.

దుకాణాలను జనావాసాల మధ్యఏర్పాటు చేయరాదు.

## నేరాలు-దారుణాలు

### నా ఆటోను దగ్ధం చేశారు



తల్లాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ఆటోనే జీవనాధారంగా ఎంచుకుని తిరుగుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు తన ఆటోను దగ్ధం చేశారని మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన కారుమంచి శివయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. రోజు లాగే పగలు ఆటో నడుపుకుని తన ఇంటి ముందు ఆటో పార్క్ చేసి నిద్రిస్తుండగా మంగళవారం అర్ధరాత్రి 12 గంటల తరువాత తన ఆటోను దగ్ధం చేశారని, తన పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశాడు. ఆటోను అప్పు చేసి కొనుగోలు చేశానని, ఆటో అప్పు తీరక పోగా ఆటో దగ్ధం కావడంతో తన కుటుంబం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని, దీనిపై పోలీస్‌లు విచారణ చేసి న్యాయం చేయాలని పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా పలువురు శివయ్యను పరామర్శించారు.

### మాదిగల సమ్మేళనాలను జయప్రదంచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :

మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా నిర్వహించనున్న మాదిగల సమ్మేళనాలను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్రప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై జిల్లాలను యూనిట్లుగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24 నుంచి జాతి అస్థిత్వం కోసం జరిగే మాదిగ సమ్మేళన కార్యక్రమాలలో మాదిగజేఏసీ నాయకులు, యువజన సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

### అవస్థలు పడుతున్నాం.. అంతర్గతరోడ్లు బాగుచేయండి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :



మాగ్రామంలో అంతర్గతరోడ్లు ధ్వంసమయ్యాయని, నడిచేందుకు అవస్థలు పడుతున్నామని రోడ్లు బాగుచేయాలని కోరుతూ పగిడేరు శాంతినగర్ గ్రామస్తులు బుధవారం పంచాయతీ కార్యదర్శి మణికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంజా రాజా, శ్రావణ్, ఆనంద్, శ్రవంత్, నరేష్, సుందర్, బక్కయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఏఈవోల నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈవో) ను సస్పెండ్ చేసినందుకు నిరసనగా మణుగూరులో బుధవారం ఏఈవోలు మాస్ లీవ్‌తో నిరసన తెలిపారు. అనంతరం ఏడీఏ తాతారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు కొమరం లక్ష్మణరావు, హారిక, నాగేశ్వరరావు, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

### బీజేపీ సభ్యత్వ నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :

మణుగూరు మండలంలో భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోడియం బాలరాజు, పున్నం భిక్షపతి, బోగె చంద రరావు, ముత్యాల వెంకటేశ్వర్లు, లింగంపల్లి రమేష్, దుర్గా రావు పాల్గొన్నారు.



**Name Change**

I, GELLA SAMYUKTHA SWATHI D/o Gella srikanth R/o H.no: 101/A Sri ram hills Vtc: Dhamsalapuram post: Seetharam puram Mandal: Khammam Urban Dist: Khammam Telangana - 507003 changed my name to GELLA SWATHI for all future purposes.




## కేటీఆర్‌ను కలిసిన రేగా

*భద్రాచలం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



భారత రాష్ట్ర సేమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు కలిశారు. అనంతరం నియోజకవర్గంలోని పరిస్థితులు, పార్టీ పరిస్థితులపై వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో చర్చించారు.

## గుణాత్మక విద్యను పెంపొందించాలి : ఎంఈవో రమ

*భద్రాచలం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



జగదీష్ కాలనీ మండల పరిషత్ ప్రాతమికోన్నత పాఠశాలను ఎంఈవో టి.రమ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ 1 పరీక్షల తీరును గమనించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయులందరూ ప్రతీరోజు డైరీ రాయడాన్ని అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆన్‌లైన్ అటెండెన్స్ నిర్వహణ బాగుందని చెప్పారు. ఉదయం పది గంటల్లోపు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నమోదు చేయాలని చెప్పారు. గుణాత్మక విద్యను అందించడానికి అందరూ ఉపాధ్యాయులు అంకితబావంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటీఐలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



ఎన్‌సీవీటీ ప్యాటర్న్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో శిక్షణ పొందడానికి రాష్ట్రంలోని గవర్నమెంట్, ప్రైవేట్ ఐటీలలో మొదటి దఫా నుంచి ఆరో దఫాలో మిగిలిన సీట్ల కోసం ఏడవ దఫా వాక్ ఇన్ అడ్మీషన్ల ఆన్‌లైన్‌లో ధరఖాస్తులను కోరుతున్నట్లు ఐటీఐ కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో ధరఖాస్తు చేసుకుఓవాలని, ఈ నెల 19 ఎనుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుఓవాలని చెప్పారు.

## చర్ల మండలంలో బీజేపీ సభ్యత్వాలు

*చర్ల, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



మండల పరిఇలోని చింతకుంట, మొగళ్లపల్లి, గొంపల్లి గ్రామాల్లో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు కొండేటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జున్ను వెంకట్, బిట్రగుంట క్రాంతికుమార్, కొండేటి చంద్రశేఖర్, ముత్యాల తాతాజీ, ఆలెం సమ్మయ్య, సీనియర్ నాయకులు సాదం లోకనాథం, యడ్లపల్లి శేషగిరిరావు, మాధవ్‌లు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*బూర్గంపాడు, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



బూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం, నకిరిపేట్, టేకులచెరువు పంచాయతీల పరిధిలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. లక్ష్మీపురం గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. గ్రామాలో పలు సీసీ డ్రైన్లు విద్యుత్ స్తంభాల కొరతలాంటి విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వరరావును పిలిచి పరిష్కరించాలని అన్నారు. లక్ష్మీపురం పలు గ్రామాలకు కూడలి అయినందున ఆర్టీసీ బస్సులు, ఎక్స్‌ప్రెస్‌లు ఆగడం లేదని, గ్రామస్తులు తలెఇపారు. తక్షణమే భద్రాచలం డిపో మేఏజర్‌తో మాట్లాడారు. లక్ష్మీపురంలో రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని సూచించారు., ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న ముసలమడుగు గ్రామానికి చెందిన వాగే సత్యం అనే వ్యక్తికి చెందిన పూరి ఇల్లు గత రెండు క్రితం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబం సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బుధవారం అందించారు. అగ్నిబాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమవరపు వెంకట్ రెడ్డి, తెల్లం హారికృష్ణ, తెల్లం భీమరాజు, ఎం.శ్రీను, వాగే ఖదరాబాబు, కృష్ణమూర్తి, రాజేశ్వరి, గంజేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో 16వ అన్నప్రసాద వితరణ

### మాలదారులు ఆనందం

### శరణుఘోషతో మారుమోగుతున్న అన్నప్రసాద వేదిక

*ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*



ఖమ్మం వీడియోస్ కాలనీ వెంకటేశ్వర థియేటర్ ఏరియాలోని గురుస్వామి రాంప్రసాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న ప్రసాద వేదిక ప్రతిరోజు శరణు ఘోషతో మారుమోగుతుంది. వేలాదిమంది అయ్యప్పలు అన్నప్రసాదం స్వీకరించి ఆనందంతో అన్నదాత సుఖీభవ అంటుండగా తిన్నదాత జాయిభవ అంటూ వితరణ చేసిన వారు మారు పలుపుకుతున్నారు. అన్నప్రసాద్ వితరణ అంటే అది ఒక మహాయోగం ఆ యోగంలో తరించిన వారిలో ఆధ్యులు డొక్కా సీతమ్మ గారు ఇంకా జిల్లెల్లముడి అమ్మగారు మరెందరో అన్నపూర్ణే సదాపూర్ణే అంటూ అన్న వితరణ వేదిక మారుమోగుతుండగా అన్నపూర్ణమ్మ కృపకోసం కృషి చేసేవారు అనేకులు వారు ఎందరో సమర్పణ చేయడంలో ఒక ఆనందం ఉంది. ఇది కేవలం ఆహారం అందించడమే కాదు. మీ భౌతిక శరీరాన్ని అన్న మయ కోశం లేదా ఆహార శరీరం అని పిలుస్తాము, ఎందుకంటే ఇది ఆహార పోషకాలతో నిర్మించబడింది కాబట్టి మీరు అన్న సమర్పణతో శరీరం తిరిగి ఉత్తేజితంగా మారి దైవీక కార్యక్రమాలకు సన్నద్ధం అవుతుంది చేస్తే తిన్నవారు అన్నదాత సుఖీభవ అంటూ అన్న ప్రసాద వితరణ చేసిన వారిని కొనియాడుతారు. అన్నపూర్ణే సదాపూర్ణే అంటూ మనం నిత్యం ప్రార్థించే అమ్మ అన్నపూర్ణమ్మ సైతం అన్న సంతర్పణ చూసి అత్యంత ఆనందం చెందుతుంది. మాల ధారణ నియమాల తోరణం మనిషి ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందులో ఆధ్యాత్మికం దైవికంగా సంక్రమించే ఒక మార్గం దేవుని అనుమతి లేనిదే ఏ వ్యక్తి కూడా ఆ మార్గాన్ని అనుసరించలేడు అలా అనుసరించే వారిలో ఖమ్మం అయ్యప్పలు ఎందరో వారికి అన్న సంతర్పణ చేయడానికి పూనుకొని గత 16 సంవత్సరాలుగా భక్తి భావంతో మహా మహా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి ఈ గురుస్వామి మరి కొందరు స్వాములతో మమేకమై గత 16 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధారణ వేసుకున్న స్వాములకు ఖమ్మంలోని వీడియోస్ కాలనీలో గల పాత వెంకటేశ్వర థియేటర్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వేలాది అయ్యప్పలు మాల ధారణ కాలంలో వీరి అన్న సంతర్పణలో సంతృప్తిగా భుజిస్తూ స్వామి శరణం అంటూ సాగుతున్నారు. అక్టోబర్ నవంబర్ జనవరి మాసాల్లో దాదాపు 100 రోజులు ఈ అన్న సందర్భంగా ఎటువంటి ఆటంకం లేకుండా సాగిస్తున్నారు. రాంప్రసాద్ గురుస్వామి ఈ స్వామికి మరికొందరు స్వాములు ఆర్థికంగానూ సేవ పరంగాను వారి యొక్క చేయూతన అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం కొనసాగించడంలో ఎందరో సహకారం ఉందని వారందరికీ తన ధన్యవాదాలు అయ్యప్ప ఆశీస్సులు ఉంటాయని రాంప్రసాద్ గురుస్వామి పేర్కొన్నారు. అయ్యప్పలరక్తదానం మాధవసేవతో పాటు మానవసేవ అన్నట్లుగా ఈ ఏడాది కొందరు స్వాములు రక్తదానం కార్యక్రమం చేపట్టి దాన్ని విజయవంతం చేశారు. స్వాములే కాకుండా ఇతరులు సైతం ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని రక్త దాతలుగా నిలిచారు. వీరిలో కొందరు రక్తదానం అనంతరం మాల ధారణ చేయడం విశేషం.

## ఉద్యోగులు నిశ్చింతగా విధులు నిర్వహించేలా పిల్లల సంరక్షణ ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

*ఖమ్మం,అక్టోబర్ 23, ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టరేట్‌లోని ఉద్యోగులు తమ పిల్లల్ని అప్పగించి విధులు నిశ్చింతగా సమర్ధవంతంగా నిర్వహించే విధంగా క్రచే సెంటర్‌లో పిల్లల సంరక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, జిల్లా కలెక్టరేట్‌లోని క్రచే సెంటర్, ఫీడింగ్ రూం, ఉద్యోగుల భోజన గదులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు క్రచే సెంటర్‌లో ఆహ్లాదంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువులు, క్రచే సెంటర్‌కు అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు వెంటనేచర్యలు తీసుకోవాలన, అధికారులను ఆదేశించారు. క్రచే సెంటర్‌లో పిల్లల సౌకర్యార్థం ఏసి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచే కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయమునకు రాగానే సంరక్షణ కేంద్రం క్రచేలో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని ఇంటికి వెళ్లేటప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. క్రచే కేంద్రంలో పిల్లల ఆటవస్తువులు వారి సంరక్షణకు సిబ్బం దిని కేటాయించినట్లు ఆయన అన్నారు. క్రచే సిబ్బందిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రచే సెంటర్‌లో ఉన్న చిన్నారి రిషితను కలెక్టర్ ఎత్తుకున్నారు. ప్రజావాణికి సమస్యలు తెలిపేందుకు వచ్చే ప్రజలకు తెలిసే విధంగా వారి సమస్యలు తెలిపేంత వరకు వారి పిల్లలను కూడా క్రచే సెంటర్‌లో చూడాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయు ఫీడింగ్ రూంను పరిశీలించి సూచనలు చేశారు. అవసరమైన ఫర్నిచర్ ఫీడింగ్ రూమ్‌లో కలర్‌ట్రైల్స్ ఆకర్షణీయంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, డైనింగ్ టేబుల్స్, చైర్స్, సోఫా, ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని లోపలికి మహిళలు వచ్చేందుకు యాక్సెస్ కార్డులు రూపొందించాలని సూచించారు. ఉద్యోగుల బోజన గదిని పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారా లేదా అని బోజన గదిని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టరేట్ క్లీనింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఏవో అరుణ, పిఆర్‌డిఇ మహేష్‌బాబు, ఏఇ చిరంజీవి, క్రచే కేంద్ర ఇంచార్జి రాణీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు

# మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమం

- హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.60 కోట్లు మంజూరు
- జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





చంద్రుగొండ, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించడం కోసమే మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమం చేపట్టడం జరిగిందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. బుధవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చంద్రుగొండ మండలంలో మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో పాల్గొని మండల వ్యాప్తంగా మంజూరైన 22 కళ్యాణ లక్ష్మీ చెక్కులను, అలాగే వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 10 చెక్కులను ఆయనే స్వయంగా వెళ్లి బాధితులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేనే స్వయంగా తమ ఇంటికి వచ్చి చెక్కులు అందించడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సైతం ఎమ్మెల్యే గ్రామానికి వచ్చిన సంగతి తెలుసుకొని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల వ్యాప్తంగా ఓ సాధారణ వ్యక్తిలా ఎమ్మెల్యే బుల్లెట్ వాహనంపై తిరుగడంతో ప్రజల సైతం హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు సమస్యలను నేరుగా తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో మీ ఎమ్మెల్యే మీ ఇంటికి అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలు నేరుగా తన దృష్టి వస్తున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోజ్యా నాయక్, మాజీ జెడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి, గాదె శివప్రసాద్, సారేపల్లి శేఖర్, గోవిందరెడ్డి, కేశబోయిన నరసింహారావు, అంతటి రామకృష్ణ, ఎంపీడీవో బయ్యారం అశోక్, ఆర్ఐ అక్బర్‌లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

అధిక ఫీజులతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేస్తున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సుమిత్రా దేవి, లాయర్ సాధిక్ పాషాలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యను వ్యాపారం చేస్తూ కొన్ని విద్యాసంస్థలు సాధారణ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. ఇష్టానుసారంగా దోచుకుంటున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. నిరంతరం పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజులు దండుకోవడమే కాకుండా కనీస నిబంధనలు పాటించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, సాయి, నాగుల రవికుమార్‌లు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ఓపెన్‌హౌస్





కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా జరిగే కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ఓపెన్



హౌస్‌ను ఏర్పాటు చేశారు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆయుధాలు, బాంబు డిస్పోజల్ సామాగ్రి, పోలీస్ జాగిలాల ప్రదర్శనతో పాటు వాటి వినియోగం గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ పనితీరు ప్రజలకు, విద్యార్థులకు తెలిసే విధంగా ఎస్పీ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## రాజశ్యామలాంబ సహిత శతచండీ యాగంలో కొత్వాల



పాల్వంచ టౌన్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

పాల్వంచ మండల పరిధిలోని బసవతారకం కాలనీలోని హెచ్ కన్వెన్షన్ హాల్‌లో గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 'శ్రీశ్రీశ్రీ రాజశ్యామలాంబ సహిత శత చండీ పూర్వక మహా సుదర్శన యాగం బుధవారం నాల్గవ రోజు పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. కందాల ఆనంద్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో 40 మంది పూజారులు ఈ యాగం చేయిస్తున్నారు.

## కల్లోజిని పరామర్శించిన కొత్వాల, ఎంవీ చౌదరి



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం హేమచంద్రాపురంలోని ఆయన నివాసంలో కల్లోజి జయమ్మ చిత్రపటానికి డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నలంద విద్యాసంస్థల ఛైర్మన్ లయన్ ఎంవీ చౌదరిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లోజి శ్రీనివాసరావుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, కొండలరావు, కొండా వెంకన్న, కాపర్తి వెంకటాచారి, వెంకటేశ్వరరావు, జానిమియా, కొండలరావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.,



## చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:



బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన క్యాంపెన్‌లో భాగంగా బుధవారం చిన్న బజార్, పెద్ద బజార్‌లోని కిరాణం షాపు, షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా చిన్నబజార్‌లో ఉన్న రాయల్ కిరాణా షాపులో బాల కార్మికుడిని గుర్తించారు. బాలుడి వివరాలు తెలుసుకొని అతడి తల్లిని పిలిపించి తప్పనిసరిగా బడిలో చేర్పించాలని అన్నారు. 14 సంవత్స రాల్లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమానిపైన కేసును నమోదు చేయడం జరుగుతుందని ఎచ్చరించారు. ఆమె వెంట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహ్మద్ షర్ఫుద్దీన్, న్యాయవాది రాజమల్లు పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 28,29,30 తేదీల్లో స్థానిక ప్రకాశం స్టేడియంలో కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఇందులో భాగంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యవేక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆళ్ల మురళి, పెద్దబాబు, కార్తీక్, పూనెం శ్రీనివాస్, వై.శ్రీనివాస్‌రెడ్డి, బాలసాని, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## ప్రభుత్వ వైద్యశాలలపై కూనంనేని ప్రత్యేక దృష్టి

### - నియోజకవర్గానికి మంజూరైన ఈఎస్ఐ ఆస్పత్రి
### - కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతాం

*- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు*

కొత్తగూడెం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆస్పత్రుల్లో కావాల్సిన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ, భవనాలు లాంటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చేస్తున్న కృషి ఫలితాన్నిఇస్తోంది. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా, పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి ప్రస్తుతం 50 పడకల ఆస్పత్రిగా కొనసాగుతుండగా రోగుల సంఖ్యకు అనుగుణంగా వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని పలుమార్లు సంబంధిత మంత్రులపై ఒత్తిడి తెచ్చి సంప్రదింపులు జరిపిన ఫలితంగా వంద పడకల ఆస్పత్రిగా మార్చేందుకు అనుమతులు లభించాయి. అదే విధంగా కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉండగా మరో పది మిషన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరడంతో మొదటి విడతగా ఐదు మిషన్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో కొత్తగూడెం ఆస్పత్రిలో పది మిషన్లు డయాలసిస్ రోగులకు అందుబాటులోకి రానున్నాయి. జిల్లా, నియోజకవర్గ కేంద్రంగా ఈ ఎస్సై ఆస్పత్రి ఏర్పాటు చేయాలని పలుమార్లు సంబంధిత మంత్రులపై ఒత్తిడి తెచ్చిన పలితంగా ఈ ఆస్పత్రి ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసిన ప్రభుత్వం అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... నియోజకవర్గంలో కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి జరుగుతోందని, పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. పాల్వంచ ఆస్పత్రి అప్‌గ్రేడేషన్, కొత్తగూడెం ఆస్పత్రిలో డయాలసిస్ మిషన్ల పెంపు, ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు తదితర అనుమతులు లభించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని కూనంనేని తెలిపారు.

## ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజెస్ ఆఫ్ ఇండియాలో అవగాహన సదస్సు



రుద్రంపూర్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలెజెస్ ఆఫ్ ఇండియాలో సింగరేణి ఆధ్వర్యంలో పారిశ్రామిక సంబంధాలు సంస్థ అభివృద్ధిపై యూనియన్ నాయకులకు 23, 24, 25, 26 తేదీల్లో జరిగే నాలుగు రోజుల అవగాహన సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రారంభించారు. కార్మికుల, నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులు, కార్మిక నాయకులు మేనేజ్‌మెంట్ ఒకే లక్ష్యం, ఒకే కుటుంబం అనే నినాదంతో ముందుకెళ్లి కార్మికులకు ఉన్నటువంటి సమస్యలన్నింటినీ పరిష్కరించి ప్రస్తుతం సాధించిన లక్ష్యాలు కంటే రాబోయే ఐదు సంవత్సరాల్లో రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతను సాధించాలని వారికి ఈ సందర్భంగా గుర్తు చేశారు. జీఎం కో ఆర్డినేషన్ సుభాని, జీఎం పర్సనల్ కవితా నాయుడు, సీహెచ్ లక్ష్మీనారాయణ, అజయ్‌కుమార్, రాజగోపాల్, జ్ఞాన సుందరం, దిలీప్, సత్యనారాయణ, రాజేందప్రస్రాద్, ఈఎస్ఐ డైరెక్టర్ రామేశ్వరరావు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకై సమరశీల పోరాటాలకు సిద్ధంకండి

### - మహిళలకు ఐద్వా రాష్ట్ర మహాసభ పిలుపు

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం



సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని, మహిళలకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా



సంఘం ఐద్వా నాల్గవ మహాసభ పిలుపునిచ్చింది. మహిళలకు 33 శాతంచట్ట సభల్లో రిజర్వేషన్ అమలు తక్షణమే అమలులోకి తీసుకురావాలని మహాసభ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింస, వేదింపులను ప్రోత్సహించే విదంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం మనువాద భావజాలాన్ని విద్యావ్యవస్థలో జొప్పించడానికి తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తుందని, దీన్ని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని అన్నారు. గడిచిన మూడు సంవత్సరాల పోరాటాలను సమీక్షించి నూతన



కర్తవ్యాలను, పోరాట ప్రణాళికను నిర్దేశించుకోవడం కోసం మల్లు స్వరాజ్యం నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణం కొత్తగూడెం క్లబ్‌లో రెండు రోజులుగా జరుగుతున్న ఐద్వా రాష్ట్ర ప్రతినిధులు మహాసభలో కార్యదర్శి నివేదికను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ మహాసభ ముందు ఉంచారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లి లక్ష్మీ, అరుణ జ్యోతి, ప్రభావతి, గీతారాణి, అనిత, వినోద, జ్యోతి, బుగ్గవీటి సరళ, ఆశాలత, అనురాధ, మాచర్ల భారతి, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే 599 మంది ఎక్స్‌టర్నల్, 300 కారుణ్య నియామక అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత



కొత్తగూడెం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

సింగరేణి వివిధ ఖాళీలకు నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించి 599 పోస్టుల నియామక ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎండీ బలరాం సంబంధిత అధికారులను ఆదేశించారు. 272 పోస్టులకు గురువారం నుంచి సర్టిఫికెట్ల పరిశీలన మొదలవుతున్న నేపద్యంలో బుధవారం సాయంత్రం ఆయన అధికారులతో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలక సమీక్ష నిర్వహించారు. వీలైనంత త్వరగా పారదర్శకంగా సర్టిఫజకెట్ల వెరిఫికేషన్, మెడికల్ పరీక్షలు పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలనర్నారు. అలాగే 300 మంది కారుణ్య నియామక అభ్యర్థులకు ఈ ఏడాది ఎక్స్‌టర్నల్ పద్ధతిలో నిర్దేశించుకున్న 599 పోస్టులను తొలిసారిగా ఆన్‌లైన్ పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నిర్వహించామని, అలాగే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా పకడ్బందీగా చేపట్టాలన్నారు. అలాగే ఇంటర్నల్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఖాళీలను గుర్తించి నియామకాలను చేపట్టాలన్నారు. కంపెనీలో పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు చేరుతున్న నేపద్యంలో వారి సేవలను గనుల్లో సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నూతనంగా ఉద్యోగాల్లో చేరిన కార్మికులు గైర్హాజరు కాకుండా చూసేందుకు అన్ని ఏరియాల్లోనూ కౌన్సిలింగ్ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం కో ఆర్డినేషన్ ఎస్‌డీఎం సుభాని, జీఎం కవితా నాయుడు, జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, సురేష్‌బాబులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న రోడ్లను బాగు చేయాలి

### - బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న రోడ్లను బాగు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ అన్నారు. బుధవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించి సమస్యల మీద ఫోకస్ పెట్టి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండల పరిధిలోని లక్ష్మీపురం నుంచి ఆర్లగండి లోతువాగు నుంచి మాదిగప్రోలు వరకు అదే విధంగా రేగళ్ల మెయిన్ రోడ్ నుంచి కొత్తూరు రకు మూడు సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. రహదారులపై కంకర వేసి తారు రోడ్డు వేయడం మరిచారని, దీనివల్ల వర్షాలకు కంకర మొత్తం కొట్టుకుపోయి రోడ్డు అధ్వాన్నంగా తయారైందని, రహదారులను వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. గుంతల మయంగా ఉన్న రోడ్లను పూడ్చి సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐను సన్మానించిన గౌడసంఘం నాయకులు

అశ్వాపురం,అక్టోబర్23,ప్రభాతవార్త.

ఇటీవల నూతనంగా ఏర్పాటుచేసుకున్న గౌడ సంఘం నాయకులు సంఘం జిల్లా నూతన అధ్యక్షులు అండెం గంగరాజు ఆధ్వర్యంలో మంగళవారం సీఐ అశోక్‌రెడ్డిని కలసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చలమల్ల కంట్లమయ్య, నెల్లిపాక గౌడసంఘం అధ్యక్షుడు పొడిశెట్టి రాములు,మండల ప్రధాన కార్యదర్శి గంధసిరి ఉప్పలయ్య,కోశాధికారి గోపగాని సత్యనారా యణ, నాయకులు చలమల్ల వీరేశ్‌గౌడ్,కొండా వీరయ్య గౌడ్,గంధసిరి కార్తీక్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆయోడిన్ లోపాల రుగ్మతల నివారణ వారోత్సవాలు



కొత్తగూడెం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ అయోడిన్ లోపాల రుగ్మతల నివారణ వారోత్సవాల సందర్భంగా ఐడీవోసీలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వాల్ పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రతీ ఒక్కరూ ప్రతీరోజు 5 గ్రాముల అయోడైజ్డ్ ఉప్పును మాత్రమే వాడాలని, దానివల్ల మంచి శారీరక, మానసిక ఆరోగ్యం, వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు, పెరుగుదల, చురుకుదనం, మంచి జ్ఞాపకశక్తి, కలిగి ఉండటం, సక్రమంగా గర్భస్థ శిశువు పెరుగుదల, చదువులో మంచి ప్రతిభను చూపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మధువరన్, బాలాజీ, డిప్యూటీ డెమో ఫయాజుద్దీన్, సూపరింటెండెంట్ నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండో వార్డులో సభ్యత్వ నమోదు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:

మున్సిపాలటీ పరిధిలోని రెండోవార్డులో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో విస్తృతంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవీందర్ నాయక్, ఇంద్రా నాయక్, రెండవ వార్డు యువకులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఎర్రుపాలెం, అక్టోబర్ 23, (ప్రభాతవార్త):



చేపల వేటకు వెళ్లి కట్టలేరులో గల్లంతైన గంతాల వెంకటేశ్వరరావు(30) అనే యువకుడి మృతదేహం బుధవారం లభ్యమైంది. మండల పరిధిలోని రాజులదేవరపాడు గ్రామానికి చెందిన గంతాల వెంకటేశ్వరరావు అనే యువకుడు మంగళవారం ఉదయం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ కట్టలేరులో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ పి.వెంకటేష్, రెస్క్యూటీమ్‌తో కలిసి మంగళవారం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ వెంకటేశ్వరరావు ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం నుంచే కట్టలేరులో గాలింపు చర్యలు చేపట్టగా బనిగండ్లపాడు ఏటిలో వెంకటేశ్వరరావు మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏఈఓను విధుల నుంచి తొలగించాలి ఏఓను సస్పెండ్ చేయాలి

### అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలి




బోనకల్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను తప్పుడు పంట నష్ట సర్వే చేపట్టి అర్హులైన రైతులను నష్టపరిచిన ఏఓ, ఏఈఓలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో అర్హులకు పంట నష్టపరిహారం అందని విషయంపై ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి, పత్తి పంటలను సిపిఐ బృందం పరిశీలించిందన్నారు. పారదర్శకంగా వ్యవసాయ అధికారులు సమగ్ర పంట నష్ట సర్వే చేపట్టి అర్హులైన రైతులు పరిహారం ఇవ్వాలని నాడు డిమాండ్ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ అధికారులు కాసులకు కక్కుర్తి పడి తప్పుడు సర్వేలు చేపట్టి అర్హులైన రైతులను నష్టపరిచారన్నారు. ఉప ముఖ్యమంత్రి ఇలాకాలోనే ఈ రకంగా రైతులు నష్టపోయారంటే ఇతర ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు పంట వేయకోయినా పరిహారం అందే రైతుల జాబితాను వెంటనే తొలగించి అర్హులైన రైతులను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. మెరక భూములు కొట్టుకుపోయాయని, భూమి లేని వారికి పరిహారం అందించే వ్యవహారాన్ని నిలిపి వేయలన్నారు. రైతులకు నష్టం చేసిన వ్యవసాయ విస్తరణ అధికారిని వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు. అప్పటి మండల వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్ట సమగ్ర సర్వే చేపట్టాలి

బోనకల్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త



నది పరివాహక ప్రాంతంలో పంట నష్ట సమగ్ర సర్వే చేపట్టాలని సిపిఐ జిల్లా నాయకులు కొంగర రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో పంట నష్టపరిహారంపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. నది పరివాహక ప్రాంతమైన రాపల్లి, బ్రాహ్మణపల్లి, ముంపునకు గురైన వ్యవసాయ భూములతో పాటు జానకిపురం, చిన్నబీరవల్లి, కలకోట గ్రామాల్లో వాగుకు సమీపంలో ముంపునకు గురైన వరి, పత్తి, పంటలు దెబ్బతిన్నాయన్నారు. గ్రామాల్లో ఏఈవోలు సక్రమంగా సమగ్ర పంట నష్టసర్వే చేపట్టకపోవడంతో అర్హులైన రైతులు నష్టపోయారన్నారు తిరిగి మళ్లీ పంట నష్ట సమగ్ర సర్వే చేపట్టి అర్హులైన వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి రమేష్, వంగాల సురేష్, కొంగర కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి ఉండాలి

మధిరరూరల్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త):



అప్పుడే పుట్టిన బిడ్డలు మొదలుకొని ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు వేయాలని దెందుకూరు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లమూడి వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మంపాడు, దెందుకూరు, మధిరలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఖమ్మంపాడులో బాలింతలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధ, శనివారాల్లో రెగ్యులర్‌గా వేసే నెలవారి టీకాలు క్రమం తప్పకుండా ప్రతి బాలింత, గర్భిణీ స్త్రీలు తమ పిల్లలకు కార్డు ప్రకారం వేయించి పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది లంకా కొండయ్య, సుబ్బలక్ష్మీ, సరోజినిదేవి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం... ఆడపిల్లలను చదివిద్దాం




మధిరరూరల్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త):

ఆడపిల్లలను రక్షిద్దాం... ఆడపిల్లలను చదివిద్దామని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సామాజిక కార్యకర్త నంద్యాల హరిప్రసాద్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని దెందుకూరు హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ముచ్చట్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం... ఆడపిల్లలను చదివిద్దామంటే పిల్లలు ఎవరితో ఎలా మాట్లాడాలి, అపరిచిత వ్యక్తులతో ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం పీహెచ్‌సీ డాక్టర్ ఐ.ఐశ్వర్య, ఉపాధ్యాయులు వీఎల్‌పీ.కుమారి, డి.శ్యామలరావు, అంగన్‌వాడీ టీచర్లు పగిడిపల్లి సావిత్రి, పగిడిపల్లి కృపమ్మ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడి మృతి

ఎర్రుపాలెం, అక్టోబర్ 23, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు అయిలూరి రామిరెడ్డి(85) మృతిచెందారు. రామిరెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు.

## టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం, అక్టోబర్ 23, (ప్రభాతవార్త):




టీపీటీఎఫ్ మండల కమిటీని బుధవారం ఎర్రుపాలెంలో జరిగిన ఆసంఘ సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.భూషణ్‌రాజు, అన్నవరపు దామోదర్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.విజయ్ మాట్లాడుతూ బిల్లులన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలని, డీఏను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు వెంగళరావు, సీతారాములు, హన్మంతరావు, శ్యాంసుందర్, ముత్తయ్య, సంధ్యారాణి, ఉమాదేవి పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ

ముదిగొండ అక్టోబర్ 23, (ప్రభాతవార్త) :

గత ప్రభుత్వం వారు మద్యం షాపులను ముదిగొండ మండలంలో ఉన్నటువంటి జూనియర్ కాలేజీకి, జెడ్పీహెచ్ఎస్ స్కూళ్లకు అతి దగ్గరగా ఒకటికి రెండు చొప్పున లైసెన్సులు ఇచ్చి మద్యం షాపులను ఏర్పాటు చేశారు. ఆ మద్యం షాపుల వ్యాపారులు మండల ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రామాలకు రవాణా చేసి మరీ బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. దీని ద్వారా ఆ



గ్రామంలో ఉన్నటువంటి యువకులు, పెద్దలు, సులువుగా మద్యం దొరకడం వలన మద్యానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కనుక ఇది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వం అయినా దీనిని పరిశీలించి గ్రామాలలో బెల్ట్ షాపులను కట్టడి చేసి ఆయా బెల్ట్‌షాపులకు మద్యాన్ని సరఫరా చేసునతన్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేసి ప్రజలు, యువకుల ఆరోగ్యాలను కాపాడాలని అలాగే వైన్ షాపులను ఊరికి విద్యార్థుల కాలేజీకి పాఠశాలలకు 5, 6 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన ముదిగొండ మండల బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేయడం జరుగుతుంది.

## పంట నష్టం ఇవ్వాలి, రుణమాఫీ చేయాలి



ముదిగొండ అక్టోబర్ 23, (ప్రభాతవార్త) :

రైతులు నష్టపోయిన పంట నష్టం ఇవ్వకుండా, రుణమాఫీ పూర్తి చేయకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్ అన్నారు. ముదిగొండలో మచ్చ వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాతో పాటు మధిర నియోజకవర్గంలో వరదలకు నష్టపోయిన పంట నష్టాన్ని రైతులకు ఇంతవరకు ఇవ్వలేదని, రెండు లక్షల లోపు రుణమాఫీని కూడా ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందన్నారు. రుణమాఫీకి రేషన్‌కార్డు, ఆధార్ కార్డు ఆంక్షలతో పాటు ఇప్పుడు బ్యాంకర్లు ఆడిట్ చేయలేదని సాకుతో రైతులను రుణమాఫీ చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. ఎబిఐఎఫ్, ఎస్బీఐఎస్ బ్యాంకులో రైతుల రుణమాఫీ విషయంలో ఆడిట్ జరగలేదని మీ రుణమాఫీ వర్తించడం లేదని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆడిట్ అనే విషయం పాలకవర్గం చూసుకోవడంలో నిర్లక్ష్యమే తప్ప రైతుల తప్పు కాదన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే రైతుల రుణమాఫీని పూర్తి చేయడంతో పాటు, వరదలకు నష్టపోయిన పత్తి, వరి, మొక్కజొన్న, మిర్చి పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించేలా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల విషయంలో ప్రభుత్వం మాయమాటలు చెప్పి ఆంక్షలతో మోసం చేయాలని చూస్తే రైతులు ఊరుకోరు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, రైతు సంఘం మండల అధ్యక్షులు కందుల భాస్కరరావు, నాయకులు అంజయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ డీఈ సంజీవ్‌కు రైతుల వినతి

## పుష్కలంగా నీరు ఉన్నప్పుడు కాల్వ ఎందుకని నిలదీత

## విలువైన భూములు ఇచ్చేదిలేని నిరసన

## బాధిత రైతులతో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడి..

*కూసుమంచి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త) :*

భక్తరామదాసు ప్రాజెక్టుతో భూములన్నీ సస్యశ్యామలం అవుతుంటే మళ్లీ కాల్వకోసం భూసేకరణ ఎందుకని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామంలో ఎస్సారెస్పీ స్టేజ్ 2 కింద భూసేకరణ చేపట్టేందుకు పరిశీలన నిమిత్తం గ్రామానికి వచ్చిన డీఈ సంజీవ్ బృంధానికి రైతులనుంచి నిరసన సెగ ఎదురైంది. బుధవారం అధికారుల బృందానికి రైతులంతా తమ భూములు విలువైనవని, కాల్వకోసం ఇవ్వలేమని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 14 సంవత్సరాల క్రితమే ఆనాటి పరిస్థితుల దృష్ట్యా కాల్వలకు భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. ఇప్పుడు అదే కాలువలనుంచి భక్తరామదాసు ప్రాజెక్టుతో భూములు సస్యశ్యామలం అయ్యాయని, మరికొద్ది రోజులలో సీతారామ ప్రాజెక్టుతో గోదావరి జలాలు రానున్న క్రమంలో ఈ కాల్వలతో లాభం లేదని వాపోయారు. రైతులు భూములు కోల్పోవడం తప్ప, ప్రయోజనం ఏమీ లేదన్నారు. చౌటపల్లి, బచ్చోడు, బీరోలు, చెరువులకు పాలేరు రిజర్వాయర్ నుంచి నీరు వస్తుందన్నారు. ఇప్పటికే నీరు ఎక్కువై పొలాలు ఊట బారుతున్నాయన్నారు. ప్రతిపాదిత భూముల పక్కనే వాగు ఉందని ఇన్ని జలవనరులు ఉన్న తర్వాత కూడా స్టేజీ 2 భూసేకరణ చేయడంతో విలువైన భూములు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎస్సారెస్పీ అధికారులకు, ఖమ్మం కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. ఎకరం, రెండు ఎకరాలు ఉన్న సన్న,చిన్నకారు రైతులు భూములు కోల్పోయి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని, వారి జీవనాధారం అయిన భూమి కోల్పోతే కుటుంబాలు బజారున పడే ప్రమాదం ఉందని, భూమి కోల్పోతే తమకు ఆత్మహత్యలే శరణ్యం అని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవతీసుకుని భూసేకరణ నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి, బంధంపల్లి, బీరోలు గ్రామాల రైతులు భారీ సంఖ్యంలో పాల్గొన్నారు.





# మండలంలో అస్తవ్యస్థంగా మారిన విద్యావ్యవస్థ

## బడిఈడు పిల్లలు పనుల్లో దర్శనం

## అరకొర సౌకర్యాలతో ప్రైవేట్ పాఠశాలలు

## సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 23 ప్రభాతవార్త :*

మండలంలో విద్యావ్యవస్థపై సరైన దృష్టిసారించకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాలలకు వస్తున్నారు. సాయంత్రం సమయంలో దాదాపుగా గంట ముందుగానే పాఠశాల నుండి వెళుతున్నారని స్థానికులు కొందరు ఆరోపిస్తున్నారు. మరొక వైపు ప్రైవేట్ పాఠశాలల్లో అరకొర వసతి సౌకర్యాలతో విద్యార్థులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నాగాని పట్టించుకోవాలసిన విద్యాశాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలంటూ పాఠశాల ఆరంభథశలో ప్రగల్బాలు పలుకుతూ ర్యాలీలు, సమావేశాలు , ప్రత్యేక క్యాంపెన్‌లు చేపట్టడం చేస్తారు. గానీ తీరా ఆ క్యాంపెయన్ పూర్తికాగానే అందుకు సంబందించిన విషయాలను పట్టించుకోరు. ప్రస్తుత పరిస్థితిల్లో మండలంలో అనేక మంది విద్యార్థులు బడిఈడు పిల్లలు పాఠశాలలకు వెళ్ళకుండా తన తల్లిదండ్రులతో పాటుగా వ్యవసాయ పనులకు వెళుతున్నట్లు కొందరు విద్యా ప్రియులు తెలిపారు. మరికొందరైతే షాపులలోను, మెకానిక్ షెడ్లలోను బాలకార్మికులు గా పట్టణంలో దర్శనం ఇస్తున్నారు. వీటి గురించి సంబంధిత విద్యాశాఖాధికారులు కనీసం పరిశీలన కూడా చేయకుండా , ప్రైవేట్ పాఠశాలల వైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉంటున్నారంటే పాఠకులే విషయాన్ని అర్థం చేసుకోవాలి. ప్రైవేట్ పాఠశాలల్లో కనీసం ఫీజులు తెలియజేసే సూచిక బోర్డులు గానీ,ఉపాధ్యాయుల అర్హతలు తెలిపే సూచిక బోర్డులు గానీ ఎక్కడా కనిపించవు. వీటిపై కూడా మండల విద్యాశాఖ అధికారులు చూసీసూడనట్లు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారని పలు విమర్శలు వస్తున్నాయి. తరగతి గదులు సరిపడు నంతగా లేక నర్సరీ, ఎల్‌కెజి, ఒకటి, రెండు తరగతుల విద్యార్థులు విశ్రాంతిగా తిరిగే అవకాశం లేకుండా ఎత్తైన భవన సముదాయాలలో పాఠశాలలకు అనుమతులిస్తే , ఒక వేళ జరగరానిది ఏదైనా జరిగితే ఆతర్వాత సెటిల్‌మెంట్ నాయకులు రంగప్రవేశాలు చేస్తారులే అని ధీమా వ్యక్తం చేస్తున్న యాజమాన్యాలతో విద్యార్థుల తల్లిదండ్రులు మధనపడుతున్నారు. కొన్ని పాఠశాలల్లో చూడటానికి విశాలమైన ప్లే గ్రౌండ్ కనిపిస్తుంటది గానీ విద్యార్థులకు ఏనాడు క్రీడలపట్ల తగిన శ్రద్ద కనబరిచే ఉపాధ్యాయులు లేరని ఆరోపణలు వస్తున్నాయి. ఫిట్‌నెస్ లేని బస్సులలో విద్యార్థులను తరలించడం, ఆటోలలో ఫిట్ గా కూర్చోబెట్టడం, లైసెన్సులు, బ్యాడ్జులు లేని కొందరు డ్రైవర్లను స్కూల్ వ్యాన్లకు కేటాయించడం జరుగుతున్నాగానీ మండల విద్యాశాఖ నోరుమెదపకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో స్థానికులుకు అంతుచిక్కడం లేదు. భారీగా ఫీజులు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములను కూడా సక్రమంగా చెల్లించకుండా దొడ్డిదారిలో అనుమతులు పొందుతున్నారనే విమర్శలు సైతం ప్రజలనుండి వెలువడుతున్నాయి. వీటన్నింటికి సమాధానం చెప్పాల్సిన మండల విద్యాశాఖాధికారులు మాత్రం ఏమి పట్టించుకోకుండా , పాఠశాలల వైపు పరిశీలించకుండా ఉంటున్నారంటేనే ఏమి జరుగుతుందో ప్రజలే ఆలోచించుకోవాలి.

# దమ్మపేట విచ్చలవిడిగా గిరి గిరి వ్యాపారాలు

## అధిక వడ్డీలతో ప్రజలను మోసం చేస్తున్న కుబేరులు

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 23 ప్రభాతవార్త :*

సాయంత్రం నాలుగు గంటల నుండి మొదలుకొని రాత్రి ఎనిమిది గంటల వరకు షాపు షాపు కు తిరుగుతూ చిట్టీ డబ్బులు వసూలు చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న కుబేరులు స్థానిక ప్రజల వద్దనుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఏదైనా చిన్న షాపు దుకాణదారుడు పదివేలు అవసరమైతే అతనికి ఎనిమిది వేలు మాత్రమే చేతికి ఇస్తారు. ఆపైన ప్రతి రోజు వందరూపాయల చొప్పున వందరోజులు తిరిగి వసూలు చేస్తారు. ఆ షాపు యజమానికి అమ్మకాలు ఉన్నా లేకున్నా సాయంత్రం అయ్యేసరికి వందరూపాయలు ప్రక్కన బెట్టాల్సిందే. సరే షాపు యజమాని అవసరం కాబట్టి వ్యాపారం కోసం తీసుకున్నాడనుకుంటే సరిపెట్టుకోవచ్చు. ఇదే మితీమీరినప్పుడు , ఒకటి రెండు రోజులు చెల్లించలేనప్పుడు యజమానికి భారం కావడంతో ఇరువురు మధ్యన వాగ్వివాదాలు, పంచాయితీలు . పోలీస్ స్టేషన్లు గొడవలు జరుగుతుంటాయి. మరొకరు చిట్టీల పేరుతో దాదాపుగా యాభై లక్షల చిట్టీలను రోజువారీ వసూళ్ళుగా చేస్తూ ప్రతి సాయంత్రం దుకాణాల వద్ద దరశనమిస్తుంటారు. మరి వీరికి ఎవరు లైసెన్సులు కల్పించారంటే సమాధానం ఉండదు. డబ్బులను డబ్బులే పెంచుతాయనడానికి ఇదే నిదర్శనం. ఈ తరహా వ్యాపారాలు సక్రమమైతే తప్పులేదు గానీ అక్రమమమైతే భాద్యులు ఎవరు..? పట్టించుకోవాల్సిన అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

# సీఎంఆర్ కుంభకోణం బాధ్యులను ఆరెస్టు చేయాలి...

### ఎస్ఏఆర్ రైస్ మిల్లు యాజమాన్యం ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి....

### తేమ తాలు పేరుతో కోత పెట్టిన డబ్బు రైతులకు తిరిగి ఇవ్వాలి...

### రైతులు సాగు భూములకు వెళ్ళే రహదారులు ఆక్రమించి బెదిరింపులు చేస్తున్నారు....

### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా రహాదారులు పరిశీలన

*కొణిజర్ల,అక్టోబర్ 23,, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లాలో రూ. 200ల కోట్లు విలువచేసే సీఎంఆర్ బియ్యం కుంభకోణంలో బాధ్యులను అరెస్టు చేయాలని, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నుంచి లాలాపురం సమీపంలో ఎస్ఏఆర్ రైస్ మిల్లుకు ధాన్యం పంపగా క్వింటాలకు 5 నుంచి వ10కేజీలు తేమ తాలు పేరుతో కోత పెట్టి రూ. కోట్లు రైతుల సొమ్ము మిల్లు యాజమాన్యం కాజేసి అటు రైతులను ఇటు ప్రభుత్వాన్ని మోసం చేసి రూ. 81.61కోట్లు దోచుకున్న ఎస్ఏఆర్ రైస్ మిల్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అందుకు సహకరించిన జిల్లా అధికారులను బాధ్యులు చేసి అరెసున్ట చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మిల్లు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ.... ఎస్ఏఆర్ యాజమాన్యం ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి వచ్చిన సొమ్ముతో వందలాది ఎకరాలు భూములు కొనుగోలు చేశారని యాజమాన్యం ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కొణిజర్ల మండలంలో పలు గ్రామాల్లో రైతుల పంట పొలాలకు వెళ్ళే రహదారులను కూడా ఆక్రమించి ప్రహరీ గోడలు, ఫెన్సింగ్ నిరానమణం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇట్టి దౌర్జన్యాలపై ప్రశ్నించిన రైతులను తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు చేసూనత బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. బియ్యం కుంభకోణంపై దర్యాప్తు జరిపిన జిల్లా అధికారులు రూ. 200ల కోట్లు అవినీతి జరిగినట్లుగా నిర్ధారణ చేసి ఎస్ఏఆర్ రైస్ మిల్లులో రూ. 81కోట్లు విలువైన బియ్యం ప్రభుత్వానికి సరఫరా చేయకుండా మాయమైనట్లు గుర్తించి కూడా నెలల నుంచి యాజమాన్యంను అరెసున్ట చేయకుండా కాలయాపన చేయడం ఎందుకని అన్నారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించి రూ. 100ల కోటున్ల అవినీతికి పాల్పడుతుంటే జిల్లా మంత్రులు మౌనం వహించటం తగదన్నారు. రైతులు నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లుకు పంపిన తర్వాత తేమ తాలు పేరుతో క్వింటాలకు 5 నుంచి 10కేజీలు కోత పెట్టారని ఇట్టి విషయంపై 2022లో నాటి సీవిల్ సప్లై రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, వైరా వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో తెలంగాణ రైతు సంఘం ఫిర్యాదు చేయగా ఎస్ఏఆర్ రైస్ మిల్లును సీజ్ చేయాలని, నాటటి కలెక్టర్‌కు సాఫార్సు చేశారని రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఆనాటి చర్య నుంచి తప్పించుకున్నారని అన్నారు. మాజీ మంత్రతి పువ్వాడ ప్రస్తుత మంత్రి తుమ్మల తమకు బంధువు అంటూ ఈ ప్రాంత ప్రజలను భయాందోళన గురి చేస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ ప్రస్తుత మంత్రి తుమ్మల ఎస్ఏఆర్ యాజమాననయంతో ఉన్న బంధుత్వాన్ని సంబంధాలను బహిరంగ పరచాలని కోరారు. రాజకీయం ప్లస్ వ్యాపారం కలిసి చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రైతులు తిరుగుబాటును ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో దశాబ్దాలుగా రైతుల పొలాలకు ఏర్పాటు చేసుకున్న రహదారులను ఆక్రమించడం పై రెవిన్యూ అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు, దొడ్డబనేని వీరభద్రం, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, జటన్ల ఆనందరావు, కట్టా రాంబాబు, చింతపల్లి ప్రసాద్, ఖాసీం బేగ్, పైడిపల్లి సాంబశివరావు, పాసంగులపాటి రవి, చింతనిప్పు ప్రసాద్, పారుపల్లి కృష్ణారావు, ఎస్‌కె అఫ్జల్, కాపూరి సత్యనారాయణ, దుగ్గిని అజయ్, రామయ్య, ఎస్‌కె నాగుల్‌మీరా, బాబు నాగేశ్వరరావు, కొంగర సుధాకర్, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, మాడపాటి రామారావు, సంక్రాంతి సతీష్, ఇమ్మడి సుధీర్, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.








ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్

# తలుపు తట్టి సాయం అందించి







**వరద బాధితులకు మంత్రి పొంగులేటి ఆపన్నహస్తం**

**పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఇంటికి రూ.5వేల నగదు సాయం**

**వస్తు రూపేనా మరో 5 వేలు**

**మొత్తం రూ.4.50కోట్ల సహాయం**

**ప్రభుత్వ సాయంతో సమాంతరంగా బాధితులను ఆదుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

బాధితులు ఎవరైనా.. వారు ఏ స్థితిలో ఉన్నా... సాయం అందించి ఆదుకోవాలనేదే ఆయన నైజం.. పార్టీ ఏదైనా సమస్యఎంత పెద్దదైనా అక్కున చేర్చుకుని వారి కళ్లలో నీళ్లు తుడిచి ఆకుటుంబంలో ఆనందం నింపడమే ఆయనకు తెలిసిన విద్య.. ఆయనే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి ముఖ్యంగా మున్నేరు వరద ఉధృతికి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన వేలాది మంది పాలేరునియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి వారికి నూతన జీవితాన్ని ప్రసాదించిన రాష్ట్ర మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి సాయం చేయడంలో తన మార్క్ చాటుకు న్నారు. తన రాజకీయ ప్రస్థానంలో అడుగుపడిందే మొదలు ఎల్లలు ఎరగని సేవలతో లక్షలాది మంది ప్రజ లకు సాయం అందిస్తూ ముందుకు అడుగులు వేస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రస్థానం ఆద్యంతం సేవా భావమే అనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవల మున్నేరు వరదల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పగలు రాత్రి తేడా లేకుండా, వ్యక్తిగతంగాను మోటర్ సైకిళ్లపై బాధితులను కలుస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపి వారికి అండగా నిలిచారు. నియోజకవర్గంలోని కూసుమంచి, పాలేరు, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలంలోని మొత్తం 5181 కుటుంబాల్లో వరదలు తీవ్ర నష్టాన్ని కలిగించగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రిగా ప్రజాప్రతినిధిగా పని చేశారు. మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి తో పాటు క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయా కర్‌రెడ్డి పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రభుత్వ సహాయం ప్రతి ఇంటికి రూ.16వేల చొప్పున మొత్తం 8 కోట్ల 28లక్షల 96వేల రూపాయలను బాధితుల వ్యక్తి గత ఖాతాలకు జమ చేయించి ఆ కుటుంబాలకు అండ గా నిలిచారు. ఇదే క్రమంలో తను నిర్వహిస్తున్న పిఎస్ ఆర్‌ట్రస్టు ద్వారా ప్రతి ఇంటికి రూ.5000 చొప్పున రెండు కోట్ల 28లక్షల 55వేల నగదు సహాయాన్నిఅలాగే ఇంటి సామాగ్రి, వస్తువులు, బియ్యంతో పాటు ఇతర ఆహార పదార్ధాలు అందించారు. ఇది అన్ని కలిపి ప్రతి ఇంటికి రూ.5000 చొప్పున మరో 2.28లక్షల మేర వస్తువులను నిత్యవసర వస్తువులను ఇతర సామాగ్రి అందించడం జరిగింది.

**మొత్తం కలిపి 4.50కోట్ల సహాయం ప్రజలకు అందించారు.**

**– నష్టపోయిన ప్రతి ఇంటికి సహాయం –**

ముంప బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని నష్టపోయిన ప్రతి ఇంటికి సాయం అందిస్తామని, ఎవరూ అధైర్యపడోద్దని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరద బాధితులకు హామీ ఇవ్వడమే కాకుండా ఖమ్మం రూరల్ మండంలోని తీర్థాల, రామన్నపేట, దానవాయిగూడెం గ్రామాల్లో, నేలకొండపల్లి మండలంలోని చెరువు మాదారం, కట్టుకాచారం, రామచంద్రాపురం,సుర్దేపల్లి గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించవారికి భరోసా కల్పించారు. రహదారుల మరమ్మత్తుల తక్షణసహాయం బాధితుల వివరాల సేకం ణపై అధికారులకు తగు సూచనలు చేశారు. సర్టిఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేశారు. తడిసిన బియ్యం స్థానంలో సన్నబియ్యం అందిస్తా మన్నారు. విద్యుత్ స్తంబాలు తీగల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయించి ప్రజలకు ఇబ్బందులు తొలగిం చారు. ప్రత ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్ర అభయ హస్తం అందించారు.

**– మృతుల కుటుంబాలకు రూ.ఐదు లక్షల చొప్పున చెక్కులు పంపిణీ**

భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టరన ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను వారి కుమారులు ఎస్‌కె. యాకుబ్, ఎస్. కె. షరీఫ్‌లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు.

**– వరద బాధితులకు పొంగేలేటి ట్రస్ట్ సాయం –**

పాలేరు నియోజకవర్గ ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు తన వంతు సాయం కూడా అందించాలనే సద్దుదేశ్యంతో తన తల్లిదండ్రుల పేరిట నెలకొల్పిన పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి ట్రస్ట్ తరుపున సాయం చేయాలని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలను కాపాడుకున్నారు. బాధిత కుటుంబాలకు బియ్యం,పప్పు,నూనె, కారం, చింతపండు, ఉల్లిగడ్డలు ఇలా పదిరోజులకు సరిఫడా నిత్యవసరాలతో పాటు మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు,టీషర్ట్‌లతో పాటు కండువాలు, బెడ్‌షీట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ముంపుకు గురైన అన్ని కుటుంబాలకు ఈ సాయం అందించేలా ప్రణాళిక చేశారు. మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డితో పాటు క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.దీంతో పాటు జిల్లాలోని ఖమ్మం, వైరా, సత్తుపల్లి, మధిర, కొత్తగూడెం, ఇల్లందు,పినపాక, అశ్వారావుపేట, తదితర నియోజకవర్గాల్లో విస్రృతంగా పర్యటిస్తూ పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు తన వంతు సాయం అందించడమేకాక జరిగిన నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరుపున రైతుల కుటుంబాలను ఆదుకున్నారు.

## నేడు జిల్లాలకు గవర్నర్ రాక

**- రేపు భద్రాద్రి రామయ్య దర్శనం**

**కొత్తగూడెం, అక్టోబర్ 23 – ప్రభాతవార్త:**

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం జిల్లాకు రానున్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు సారపాక ఐటీసీ అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ రాత్రి బస చేస్తారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు భద్రాచలం శ్రీ సీతారా మచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. 8.30 గంటలకు వరకు ఆలయంలోనే ఉంటారు. అక్కడి నుంచి బయల్దేరి 9 గంటలకు ఐడీవోసీ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంటారు. 9 నుంచి 10 గంట ల వరకు అధికారులతో సమీక్ష, 10 నుంచి 11 గంట ల వరకు కవులు, కళాకారులతో ప్రత్యేకంగా మాట్లా డారు. అక్కడి నుంచి బయల్దేరి ఖమ్మంకు వెళ్లను న్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా జిల్లా అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## హైడ్రా కమీషనర్‌ను అభినందించిన ఆర్‌జెసి కృష్ణ

**ఖమ్మం,అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

హైడ్రా కమీషనర్ రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్‌బిఐటి విద్యా సంస్థల అధినేత ఆర్‌జెసి కృష్ణ. హైదరాబాద్‌లోని రంగనాథ్ కార్యాలయంలో కలిసి హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రంగనాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో యర్రా



అప్పారావు, మాటేటి కిరణ్, మాటేటి రవి, నాగ సాయిశేఖర్‌లు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాం పర్యటనను విజయవంతం చేయండి

### పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి గోపగాని శంకర్‌రావు

*పినపాక, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొపెసర్, ఎమ్మెల్సీ కోదండరాం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి గోపగాని శంకర్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో పినపాకలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం గురువారం జిల్లాలోని భద్రాచలం, పాల్వంచ పట్టణాల్లో పర్యటిస్తారని తెలిపారు. పాల్వంచ పట్టణంలో పార్టీ సభ్యత్వాలపై జరగనున్న సమీక్షా సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. పర్యటనలో భాగంగా జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపై నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని టిజెఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై ఎమ్మెల్సీ కోదండరాం పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

## పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం పోలీస్టేషన్‌ను మణుగూరు డీఎస్పి రవీందర్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులు,రిసెప్షన్,లాకప్ మెన్‌బ్యారక్,టెక్నికల్‌రూం,పరిసరాలను పరిశీలించారు.సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంభందించిన సూచనలు చేశారు.సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎస్సై రాజేందర్‌కు పలు సూచనలు చేశారు. ఎళ్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం,బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందిచాలన్నారు.అసాంఘీక కార్యకలాపలపై ఉక్కుపాదం మోపాలని అదేశించారు.ఆయన వెంట ఏడూళ్ల బయ్యార సిఐ వెంకటేశ్వరావు ఉన్నారు.

## అయోడిన్ లోపంతో అనేక రుగ్మతులు : డా.మధు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

గ్లోబల్ అయోడిన్ డెఫిషియెన్సీ డిజార్డర్ ప్రివెన్స్ డే వేడుకలు పురస్కరించుకొని కరకగూడెం మండల వైద్యాధికారి కారం మధు ఆద్వర్యంలో బధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్బంగా డాక్టర్ మధు మాట్లాడుతూ..అయోడిన్ లోపంతో వచ్చే రుగ్మతుల యొక్క సంకేతాలు,లక్షణాలు,కారణాలు మరియు నివారణ,ప్రమాద సంకేతాల గురించి వివరంగా తెలియజేశారు.మానవుల సాధారణ ఎదుగుదల మరియు అభివృద్ధి అహరంలో అయోడిన్ తీసుకువడం ఆవశ్యకత, శరీరంలో దాని లోపం పుట్టక ముందే ప్రారంభమయ్యే తీవ్రమైన అనారోగ్యాలకు దారితీస్తుందని,పిల్లల మానసి ఆరోగ్యాన్ని తరుచుగా వారి మనుగడకు హాని కలిగించ వచ్చని వివరంగా తెలియచేయడం జరిగింది.అయోడిన్ లోపాన్ని నివారించడానికి పాలు,మాసం,గుడ్లు తృణధాన్యాలు, ఉప్పు, కూరగాయాలు,పండ్లు మోదలైన అయోడిన్ మూలాలను తగినంత పరిమాణంలో రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని తెలిరు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యసిబ్బంది పాల్గొన్నారు..



## ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

*బచ్చన్నపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :*



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచిన ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అని పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్లకొనుగోలు కేంద్రాన్ని కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించుకోవాలని, సన్నవడ్లకు 500 బోనస్ చెల్లిస్తామన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలియచేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న అన్ని సబ్సిడీలను ఎత్తేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు. పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇస్తానని ఇవ్వకపోవడం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎగనామం పెట్టడం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకవచ్చిన జాతీయ పార్టీకి సహకరించిన కేసీఆర్‌కు చెల్లుతుందన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు చేస్తూ ఉద్యోగ నియామకాల ప్రక్రియ ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రజలు రైతుల సంక్షేమంకోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుతం సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, డీపీఎం వినిత, ఏపీఎం నాగేశ్వర్‌రావు, సీసీ విజయలక్ష్మీ, మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, జంగిటి విద్యానాథ్, నల్లగోని బాలకిషన్, ఇజ్జగిరి రాములు, ఆముదాల మల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు వెంకటేష్, మసూద్, రమేష్, కృష్ణ, జ్యోతి భాస్కర్, రాజేష్, మహిళ సంఘం సభ్యులు దేవరకొండ లత, భవాని, రజిత, దేవి, వీఓఏ సిద్ధార్థ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

*బచ్చన్నపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :*



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యంను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయాలు చేస్తేనే మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేట, బసిరెడ్డిపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో కట్కూరు, బండనాగారం, బోనకొల్లూరు, లక్ష్మాపూర్, కేశిరెడ్డిపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ సమోంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం ధర రూ.2320, బిగ్రేడ్ రూ.2300 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యంను తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, సీఈవో కాశ బాలస్వామి, డీపీఎం వినిత, ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, తిరుమల వీవో అధ్యక్షురాలు దంతురి బాలమని, కొనుగోలు కమిటీ నిర్వాహకులు జి.స్వరూప, కె.రాధిక, ఎం.బాలమణి, వీవోఏ ప్రేమలత, లలిత, బసిరెడ్డిపల్లి మహిళా సంఘం సభ్యులు గార్లపటి భాగ్యలక్ష్మీ, వంగపల్లి కల్పన, చెప్పల భూలక్ష్మ, లక్ష్మీ, ఎద్దు లలిత, వీవోఏ దయ్యాల మాధవి, పలు గ్రామాల్లోను మాజీ సర్పంచ్‌లుమాజీ ఎంపీటీసీల సభ్యులు, పాక్స్ డైరెక్టర్‌లు, పాక్స్ సిబ్బంది, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్

*పాలకుర్తి, అక్టోబరు 23 ప్రభాతవార్త :*




పాలకుర్తి మండల కేంద్రం సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటీషన్ దారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తామని పాలకుర్తి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దూలం పవన్‌కుమార్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదన్నారు. ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గుడుంబా, గుట్కా అమ్మకాలు వంటివాటిపై ప్రత్యేక దృష్టిపెడుతామన్నారు. మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. పాలకుర్తి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని, తనకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళ భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

*దేవరుప్పుల, అక్టోబరు 23 ప్రభాతవార్త :*




మహిళ భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వనర్ దాసగాని సుమ అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ దాసగాని సుమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై మహిళ భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. రోజురోజుకు మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో మెరుగానగ పనిచేస్తున్న తరుణంలో ఇలాంటి సమస్యలు మహిళలకు ఎంతగానో ఇబ్బందికరంగా మారిందన్నారు. పాలకవర్గాలు తక్షణమే జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మహిళలపై ప్రత్యేకంగా చర్చలు జరిపి రాష్ట్రంలో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు మహిళల అవగాహన ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళలకు, విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళా లోకంగా మేధావులను విద్యార్థులను ప్రొఫెసర్లను ఏకం చేసుకుని ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కో కన్వీనర్ కీర్తన, నాయకులు మానస, ధన్వంతి, చందన, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట ఎంఈవోను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేటు విద్యాసంస్థలు

*శాయంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

శాయంపేట మండలం విద్యాశాఖ అధికారి ఇటీవల బాధ్యతలు చేపట్టిన గడ్డం బిక్షపతిని మండల ప్రైవేటు విద్యాసంస్తల ప్రధాన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి పృథ్వి, కుమారస్వామి, వేద స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్, సోమయ్య, నాగార్జున, స్కూల్ ప్రిన్సిపాల్ గుర్రం అశోక్, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.



# పేదల పక్షాన ఉండే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్..

### దేశం కోసం త్యాగాలు చేసిన చరిత్ర మన పార్టీది.. ప్రతి హామీని నెరవేర్చుతాం..

*ఇల్లెందు, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)*





తెలంగాణ రాష్ట్రంలో పేదల పక్షాన ఉండే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రజల బాగు కోసం, వారి అభివృద్ధి కోసం పనిచేసి అసువులు బాసి ఈ దేశం కోసం త్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. గత ప్రభుత్వం ఖాళీ ఖజాన అప్పజెప్పడంతో పార్టీ ఇచ్చిన హామీలు కొంత ఆలస్యం అవుతున్నాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వంలో అనేక ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన అనేక హామీల అమలు కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, సబ్సిడీపై గ్యాస్ పథకం అందిస్తూ ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా పథకం కూడా ఇవ్వబోతున్నామని గుర్తు చేశారు. త్వరలో అన్ని రకాల సేవల కోసం డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వనున్నామని తెలిపారు. కూడు, గూడు లేని ఎంతో మంది నిరుపేదలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారని, సంక్షేమ పథకాలు ముందుగా పేదలకు అందేలా గ్రామాల్లోని నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇంటి స్థలం ఉన్న వారికి, గుడిసెల్లో, రేకుల షెడ్డు కింద, కిరాయి ఇళ్లల్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇండ్లను అందించాల్సి ఉందన్నారు. అందుకు భిన్నంగా ఇళ్ల ఎంపికల్లో వ్యవహరిస్తే జైలుకు వెళ్తారని హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రానున్న ఐదేండ్లలో గ్రామాల్లో మట్టి రోడ్లులేకుండా అన్ని సిమెంట్ రోడ్లుగా మారుస్తానన్నారు. వీటిని గమనంలోకి తీసుకొని పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు అందించడంతోటు వారికి అవసరమైన పనులను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. అప్పుడే జన నేతగా ఎదుగుతారని అన్నారు. క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేసే వారికి రాజకీయంగా మంచి భవిష్యత్ ఉంటుందని, దానిని దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం పని చేయాలన్నారు. సమాజంలో సగ భాగమున్న మహిళలను పార్టీలో భాగస్వామ్యం చేయాలని, రానున్న కాలంలో పార్టీలో పదవులు, ప్రజాప్రతినిధులుగా వారికి అనేక అవకాశాలు రానున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పిస్తే వారు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తారని అన్నారు. గ్రామాల్లో ఉత్సాహంగా ఉన్న యువతను ప్రోత్సహించి పార్టీలోకి తీసుకురావాలని కోరారు. గత ప్రభుత్వం రుణ మాఫీ చేయకుండా, డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వకుండా అబద్ధపు ప్రచారం చేసి బొల్తా పడ్డదన్నారు. అది చాలదన్నట్లు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నదని, ఎప్పటి కప్పుడు పార్టీ శ్రేణులు వాటిని తిప్పి కొట్టాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే ముందుగా పార్టీ బలంగా ఉండాలన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపై గ్రామాల్లో చర్చపెట్టి ప్రజలకు అవగాహన కల్పించి, పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. అంతకుముందు కార్యకర్తలు గ్రామాల్లో జరుగుతున్న విషయాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సైదులు, మండల రాము, మోకాళ్ల వెంకటమ్మ, చీమల నాగరత్నమ్మ, బానోత్ రాంబాబు, కిన్నెర నర్సయ్య, సూర్నపాక సత్యనారాయణ, తాటి భిక్షం, మూతి కృష్ణ, ఆరెం కిరణ్, బానోత్ శారద, మెట్ల కృష్ణ తదితరులున్నారు.

# చేప పిల్లల పంపిణీలో మత్స్య కారులకు నిరాశే

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు

### టేకులపల్లిలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

*టేకులపల్లి, (ప్రభాతవార్త), అక్టోబర్ 23:*





మత్స్యకారుల రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీలో మత్స్యకారులకు నిరాశే మిగిలిందని,ఇంత చిన్న చేప పిల్లలను మత్స్యకారులకు ఎందుకని, జూలై,ఆగస్టు నెలలో పంపిణీ చేయాల్సిన చేప పిల్లలను ఇప్పుడు పంపిణీ చేస్తే బతుకుతాయని అధికారులను బీఆర్ఎస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు ప్రశ్నించారు. టేకులపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కినేని సురేందర్‌రావు మాట్లాడుతూ..... నాణ్యత లేని చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని, ఇవి బతుకుతయా అని అధికారులను ప్రశ్నించారు. అధికారులు మత్స్యకార రైతులకు ఇవాల్సిన వాటికంటే డబుల్ చేప పిల్లలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాణ్యత లేని చేప పిల్లలను పోస్తే అక్కరకు రావని, రైతులు ఫస్ట్ వేసిన చేపలకు ఆహారమవుతాయని అన్నారు. టేకులపల్లి మండలంలో బుధవారం 31 చెరువులకు 243750 చేప పిల్లలను పంపిణీ చేసినట్లు జిల్లా మత్స్యశాఖ ఏడీ మహ్మద్ ఇంతియాజ్ తెలిపారు. ఇందులో బొచ్చెలు 85313, రోహు, 85312, బంగారుతీగ 73125 రకాల చేపలు ఉన్నాయని తెలిపారు. మండలంలోని మత్స్య శాఖ సొసైటీ వారు ముందుగా చేప పిల్లలను ఇస్తే బాగుండేదని, ఇప్పుడు ఇచ్చిన ఫలితం లేదని,మత్స్య కారులు నష్టపోతారని వాపోయారు. మేము సొంత ఖర్చులతో వేసిన చేపలు వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రరావు,, ఎమ్మార్వో నాగభావని, మత్స్య శాఖ అధికారులు ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ నూరుద్దీన్, మత్స్యశాఖ సొసైటి సభ్యులు చీమల రామయ్య, సమ్మయ్య , వెంకట్రామయ్య, రాంజీ, పాల్గొన్నారు.

# రూ.కోటి 20లక్షల పనులకు శంకుస్థాపన..

### ఎమ్మెల్యే కోరంకు ఘన స్వాగతం పలికిన మహిళలు.

*ఇల్లెందు, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)*





మండలంలోని పలు గ్రామాల్లో రూ.1.20కోట్ల విలువ చేసే పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. మామిడిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి రూ. 30లక్షలతో మంజూరి అయిన బిటి రోడ్డు, రెపల్లెవాడ గ్రామానికి రూ.40లక్షలతో మంజూరి అయిన స్లాబ్ కల్వర్టు, చల్లసముద్రం గ్రామానికి రూ.50లక్షలతో మంజూరి అయిన స్లాబ్ కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటాపురం గ్రామ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. 50ఏండ్లుగా గ్రామానికి శాశ్వత రోడ్డు సౌకర్యంలేక అనేక ఇబ్బందులు పడ్డామని ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సిఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సైదులు, మండల రాము, తాటి భిక్షం, కిన్నెర నర్సయ్య, బానోత్ రాంబాబు, భార్గవ్, ఆరెం కిరణ్, సూర్నపాక సత్యనారాయణ, నాగరత్నమ్మ. శారద తదితరులున్నారు.



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 23:*

టేకులపల్లి మండలంలోని శంభునిగూడెం నుంచి రాజుతండా, గోప్యతండా బీటీ రోడ్డు నిర్మాణం టీఎస్‌టీఎఫ్ గ్రాంట్ 2022,23 కోటి 60లక్షల అంచనాతో గత ప్రభుత్వ కాలంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో రాజుతండా, గోప్యతండా గ్రామస్తులు బుధవారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... గత ప్రభుత్వ శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికి నిర్మాణం చేపట్టాలేదని, ఓ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంలో పనులను మొదలు పెట్టాలేదని గ్రామస్తులు ఆరోపించారు. రాజుతండా, గోప్యతండా ప్రజలు వర్షానికి రోడ్డుపై తిరగాలంటే ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డుపై మునికినీరు చేరడంతో వ్యాధుల బారిన పడుతున్నమని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ తీసుకోని నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని,రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరారు. గ్రామస్తులు భూక్య రాజా, భుద్రునాయక్, బాలునాయక్, సోమని, జంకీలాల్, కొర్ర రమేష్, నరేష్,రెడ్యా, సుమన్, రవి, వెంకన్న పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గించొద్దు

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 23:*



టేకులపల్లి మండల కేంద్రంలో హోటల్స్, బేకరి, కూరగాయాల దుకాణదారుల, ఇతరిత్రర వ్యాపారస్తులు వారి షాప్‌ల ముందు వాహనాలు నిలువనివొద్దని టేకులపల్లి ఎంపీడీవో రవింద్రరావు అన్నారు. టేకులపల్లి మండలకేంద్రంలోని కాలువదాటి వ్యాపారాలు చేస్తున్న వారిని బుధవారం హెచ్చరించారు. రోడ్డుపై దుకాణదారులు వ్యాపారులు చేసిన, వాహనాలు నిలిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రవింద్రరావు అన్నారు. ఎంపీవో గాంధీ,కార్యదర్శి దీప్తి, పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ల వేతనాలను పెంచాలి

*ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):*



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇల్లెందు నుంచి ఇతర ప్రాంతాలకు బొగ్గు, ధాన్యం, మొక్క జోన్న ఇతర సరుకులను రవాణా చేస్తున్న లారీ డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలను వెంటనే పెంచాలని ఇఫ్టూ అనుబంధ మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఆయన లారీ డ్రైవర్ల సమస్యలపై మాట్లాడుతూ వేతనాలను పెంచాలని నోటీసులను యజమానులకు ఇచ్చినప్పటికీ కాలయాపన చేస్తున్నారని సమస్య పరిష్కరానికి ముందుకు రావడం లేదన్నారు. చాలీ చాలని వేతనాలను లారీ డ్రైవర్లు, క్లీనర్లు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వేతనాల పెరుగుదలకై యజమానులు చర్చలకు రావాలని లేని పక్షంలో త్వరలో సమ్మెబాట పట్టాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనేశ్వర్‌రావు, ఎన్నం నరసయ్య, సమ్మయ్య, రేసు కృష్ణ, జగన్ పాల్గొన్నారు.

## క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటుచేయాలి

### - ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీ, క్వాలిటీ డిపార్ట్‌మెంట్ నందు క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటుచేయాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. సంస్థ ప్రగతికోసం కష్టించి పనిచేసే కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటుచేయడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయన్నారు. యాజమాన్యం కార్మికుల సౌకర్యార్థం క్యాంటీన్ ఏర్పాటుచేయాలన్నారు.

## పట్టాలిప్పిస్తామని డబ్బు వసూళు

## - పెద్దిపల్లి వలస ఆదివాసీ గిరిజనులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :*

పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తానని అటవీహక్కుల చైర్మన్ బండారి సతీష్ డబ్బు వసూళు చేశారని మణుగూరు మండలం పెద్దిపల్లి వలస ఆదివాసీ గిరిజనులు ఆరోపించారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో తమ గోడును వెల్లబుచ్చారు. 30సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేనుకుంటున్నామని, అటవీ హక్కుల చైర్మన్ బండారి సతీష్ పట్టాలి ప్పిస్తానని చెప్పి ఎకరాకు రూ.వెయ్యి చొప్పున గ్రామస్తులందరి వద్ద సుమారు రూ.90వేలు వసూళు చేశారన్నారు. పోడు పట్టాలు ఇప్పించకపోగా తమ భూమి 7ఎకరాల 2కుంటలు పట్టాచేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమకు న్యాయం చేయాలని, పట్టాలిప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దిపల్లి గ్రామస్తులు ఎట్టి జోగయ్య, మడకం పెద్దసోమయ్య, మడివి భీమయ్య, మడకం బాబూరావు, తాటి దేవయ్య, కనితి భద్రయ్య, కురం భీమయ్య, సోడి ఉంగయ్య, ఎట్టి మాసయ్య, కారం సురేష్, పొడియం దేవయ్య, బాడిశ జోగయ్యలు ఉన్నారు.



## వ్యవసాయ కళాశాలలో గోపాలకృష్ణమూర్తికి ఘన సత్కారం



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట కళాశాలలో చదివి, ఇక్కడే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం చేసి ఇప్పుడు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి కార్యాలయంలో సాంకేతిక సహాయకులుగా ఒక గౌరవనీయమైన, కీలకమైన ఉన్నత స్థానంలోకి బదిలీ అయిన డాక్టర్ కె గోపాలకృష్ణమూర్తిని కళాశాలలో సిబ్బంది ఘనంగా సత్కరించడం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ జె హేమంత్ కుమార్ బోధన సిబ్బందిని ఆయను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. గోపాలకృష్ణమూర్తి కళాశాలకు వెన్నుముక లాంటివారని ఆయ నకు తన పనిపట్ల నిబద్ధత, పెద్దల పట్ల గౌరవం కళాశాల అభివృద్ధికి తన శాయశక్తులా కృషిచేశారని కొనియాడారు. అనంతరం గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ కళాశాలలో తన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది ఐవి శ్రీనివాస్‌రెడ్డి, కె నాగరాజు, ఎస్ మధు, కె నాగాంజలి, రామ్‌ప్రసాద్, రెడ్డిప్రియ, జంబమ్మ, రమేష్, శ్రీలత, పావని, కృష్ణతేజ, శ్రావణ్‌కుమార్, దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :*



మణుగూరు మండలం కమలాపురం గ్రామంలో ఏఎన్ఎం, ఆశావర్కర్ల ఆధ్వర్యంలో బుధవారం ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వోఆర్‌డబ్ల్యూ రజిని, నాగభూషణం, ఏఎన్ఎం జయమ్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## మలేషియా పర్యటనలో మంత్రి తుమ్మల



*దమ్మపేట, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

పామాయిల్ సాగు విధానంపై మరింత అధ్యయనం కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మూడు రోజుల పర్యటనలో భాగంగా మలేషియా వెళ్ళారు. అక్కడ పామాయిల్ సాగు విధానం, నూనె గింజల ఉత్పత్తి తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు గాను మంగళవారం రాత్రి మలేషియా బయలుదేరి వెళ్ళారు. ఈ క్రమంలో ఉద్యానశాఖ ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆయిల్‌ఫామ్ ప్రాజెక్టును మరింత విజయవంతం చేయడానికి గాను తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి తుమ్మల అక్కడ దౌత్యవేత్తలతో చర్చించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉద్యానశాఖ కమీషనర్ యాస్మిన్ భాషా, అధికారులు సరోజిని, ఓఎస్‌టి శ్రీధర్‌లు మంత్రి తుమ్మలతో పాటు వెళ్ళారు.

## పేటలో రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుక




*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

సినీనటుడు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకకలను అభిమానం సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు స్థానిక శ్రీ లక్ష్మి శ్రీనివాస టాకీస్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ క్రమంలో అందరూ ప్రభాస్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా స్థానిక అమ్మసేవా సదనం అనాధాశ్రమంలో వృద్ధులకు, ప్రభుత ్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ రెబల్ స్టార్ అభిమానులు పాల్గొన్నారు.

## శంకర్‌రావు కుటుంబ సభ్యులకు మెచ్చా పరామర్శ

*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,23,ప్రభాతవార్త ;*



బిఆర్ఎస్ పార్టీ మండల యువనాయకులు బండారుపల్లి ప్రసాద్ తండ్రి శంకర్‌రావు ఇటివలే అనారోగ్యంతో స్వర్గస్థులైనారు. బుదవారం ముష్టిబండలోని శంకర్‌రావు నివాసానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు వెళ్లి శంకర్‌రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు వెంపటి భరత్ తదితరులు ఉన్నారు.

# రైతు సమస్యపై వైరా ఎమ్మెల్యేకు వినతి

### 8ఎకరాలలో వేసిన పత్తికాయ లేదని రైతు వేదన

### కంపెనీపై చర్య తీసుకొని రైతుకు న్యాయం చేయాలి...

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్



*కారేపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*

కారేపల్లి మండల పరిధిలోని గేటు రేలకాయలపల్లిలో మైపా సైదులు అనే రైతు 8ఎకరాలలో పత్తి పంట వేయగా వేసిన పత్తి చెట్లకు కాయలు కాయ లేదని వెంటనే తనకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు స్దానిక పెద్దలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు సైదులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిసి మాట్లాడుతూ.... తాను 19-6-24నాడు భద్రాద్రికొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సీతంపేట బంజారలో గల శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ ఫెర్టిలైజర్ షాప్ నుంచి 8ఎకరాలకు గాను మొత్తం 18ప్యాకెట్స్ యూఎస్ 7067 కంపెనీ పత్తి విత్తనాలు కొనుగోలు చేశానన్నారు. చెల్లు అవబుడులు వరకు ఎత్తు ఎదిగినా గాని చెట్లకు కాతా, పూత రాకపోవడంతో ఆ రైతు ఆందోళనా పడుతూ తానుకొన్న శ్రీ ఆంజనేయ పెర్టిలైజర్ షాప్ యజమానికి తెలియజేయగా ఆ యజమాని ఏమి స్పందించక పోవడంతో రైతు యూఎస్ 70.67కంపెనీ ఫీల్డ్ అధికారులకు విషయం తెలియజేశారు. ఆ కంపెనీ ఫీల్డ్ అధికారులకు సమాచారం ఇవ్వగా నెలరోజులు పూర్తి అయినా రైతుకి ఏమి సమాధానం ఇవ్వకపోవడంతో మండల వ్యవసాయ శాఖాధికారికి విషయం తెలిపారు. ఏవో వచ్చి రైతు పంటను స్వయంగా పరిశీలివచారు. ఏవోతో పాటు 7067 కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు కూడా వచ్చి మరల పరిశీలించడం జరిగిందని సంబందిత రైతు వాపోయాడు. రైతుకి న్యాయం చేయకపోవడంతో మండల అదిధికారైన ఏవోపై అధికారులకు తెలియజేయగా 4రోజులకు ఏవో జెడితో పాటు వ్యవసాయ పరిశోధ శాస్త్రవేత్తలు వచ్చి పత్తి చెట్లను పరిశీలించి చెట్టు యొక్క కొలత కాయలు లెక్కించి పూతలను చెట్టు చెట్టుకి మధ్య ఉన్న దూరాన్ని పరిశీలించి చెట్టు కాయలను పూతలను చెట్లను శాస్త్రవేత్తలు తీసుకెళ్ళడం జరిగిందనీ, తీసుకెళ్ళి వారం రోజులు అవుతున్నా ఏవో శాస్త్రవేత్తలు ఏమి స్పందించకపోవడంతో బాధిత రైతు మైపా సైదులు తన గ్రామ నాయకులైన మాజీ సర్పంచ్ బానోత్ సక్రాం నాయక్, గ్రామ పెద్దలు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ని కలిసి సమస్యను విన్నవించామన్నారు. రైతు చెప్పిన విషయాన్ని విని, ఎమ్మెల్యే మండల అధికారైన ఏవో కి ఫోన్ చేసి కంపెనీకి అలాగే షాప్ యాజమాన్యానికి పోలీసుల సహాయంతో బాధిత రైతునకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించినట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



టేకులపల్లి,ప్రభాతవార్త, అక్టోబర్ 23:

టేకులపల్లి మండలంలోని గోలియాతండా పంచాయతీలో బుధవారం డీఎంఎఫ్ నిధుల రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో రవింధర్‌రావు, జిల్లా క్రాంగెస్ నాయకులు కోరం సురేందర్, భూక్య దేవా, మాజీ సర్పంచ్ బోడ నిరోషా, బోడ మంగీలాల్, బోడ సరిత, బండ్ల రజిని, ఇస్లావత్ రెడ్యానాయక్, మూడ్ సంజయ్,గడ్డం మధు రెడ్డి, రావురి సతీష్, సర్ధార్,శంకర్, మధు, పోషాలు, హరిలాల్,శ్రీను పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్ర్రాలకు నాణ్యమైన గుడ్లు, ఆయిల్, ఫాలు సరఫరా చేయాలి



సత్తుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమశాఖ (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైనటువంటి కోడిగుడ్డు, పప్పు, ఆయిల్ తదిరవి నాణ్యంగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన దిశ సమావేశంలో ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యతన జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నటువంటి అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యత లోపించిన చిన్న సైజు గుడ్లు, నాణ్యత లోపించిన ఆయిల్, పాలు వస్తువులు సరఫరా చే స్తున్నారని ఆయా కేంద్రాల్లోని ఇవి దుర్వినియోగం అవుతున్నాయని అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే డా. రాఘమయి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తానుకొన్ని కేంద్రాలను స్వయంగా తనిఖీ చేశానని, కేంద్రా ల్లో కొన్ని లోపాలు ఉన్నాయని, అట్టి లోపాలను అధికారులు పరిశీలించి సరి చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. త్తుపల్లిలో విధులను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెడ్ మాస్టర్ సస్పెన్షన్‌కు గురైనా ఆయనకు అనుకూలంగా రిపోర్టు తాయరు చేసి అదే పాఠశాలలో పోస్టింగ్ ఎలా ఇచ్చారని, ఫిర్యాదు చేసిన తమ అభిప్రాయం అడగకుండా విచారణ రిపోర్టు ఎలా రూపొందించారని ఆమె అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అదే హెడ్ మాస్టర్ నేడు పిల్లలతో సొంత పనులు చేయించుకుంటున్నారని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే రాఘమయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు సత్తుపల్లిలో నిర్మాణం అవుతున్న 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని, పనులు పూర్తి చేయడంలో ఆలస్యం చేస్తున్న ఈ కాంట్రాక్టర్‌కు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు నిధులు టెండర్ వేస్తే ఈయనకు ఎలా అనుమతించారని ఎమ్మెల్యే అధికారులను ప్రకటించారు. మిల్లుల దగ్గర ధాన్యం నాణ్యతపై ఎటువంటి కొర్రీలు జరగకుండా చూడాలని రైతులకు ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతను పరిశీలించి కొనుగోలు చే యాలని ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్‌కు జిల్లా కేంద్రానికి రావడానికి చాలా ఇబ్బందుల పడాల్సి వస్తుందని ఈ క్యాంపును నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి ఫిర్యాదు ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యత లేని కోడిగుడ్లు సరఫరా, పాలు, ఆయిల్ తదితర సరుకులు వాటి విషయమై సంబంధిత అధికారిచే విచారణ జరిపిస్తామని, అలాగే పాఠ శాల హెడ్ మాస్టర్‌పై వేరే మండలాలకు చెందిన అధికారులతో విచరాణ నిర్వహించి ఆ నివేధికను నేరుగా జిల్లా కలెక్టర్, ఎంపికి అందజేయాలని అవినీతి పాల్పడే అధికారులను, సిబ్బందిని ఉపేక్షించేది లేదని ఎంపి రఘురామిరెడ్డి తెలిపారు. సత్తుపల్లిలో మంజూరైన ఆస్పత్రులను సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్‌లపై ఉన్నతాధికారులు కలెక్టర్ ద్వారా నివేధిక సమర్పించాలని సంబంధిత అధికారులకు ఎంపి సూచించారు

# దివ్యాంగుల హక్కులు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు



వైరా, అక్టోబర్23,ప్రభాతవార్త:

స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూరి మణి అధ్యక్షతన దివ్యాంగుల హక్కులు సంక్షేమ పథకాలపై బుధవారం అవగాహన సందస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దివానయంగుల కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ ఆయా మండలాల నుంచి హాజరైన దివ్యాంగులతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో రిజర్వేషన్ ప్రకారం దివ్యాంగులకు అమలవుతున్న పథకాలు, ఉపాధి పథకాల గురించి వివరించారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆదూరి ఆనంద్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఎల్లవేళలా మా సేవా సమితి అండగా ఉంటుందని, పథకాలు పొందుకునే విషయంలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం అవగాహన సదస్సుకు హాజరైన దివ్యాంగులు వారు తమ గ్రామాల్లో పడుతున్న ఇబ్బందులను సేవా సమితి సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్రనాథ్, సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు మోదుగు వినోద్‌కుమార్, ఉపాధ్యక్షుడు చిల్లిముంతల వెంకటేశ్వరరావు, ట్రెజరర్ కువ్వారపు విజయరాజు, జిల్లా అధ్యక్షురాలు ప్రేమకుమారి, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత, సత్తుపల్లి మండల అధ్యక్షుడు వలపర్ల రవికుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకట్, ఆయా మండలాల దివ్యాంగులు పాల్గొన్నారు.

# లింగస్వామి కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించాలి...



కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం అడవి మద్దులపల్లిలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన చింతల లింగస్వామి కుటుంబానికి రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించాలని మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వీ రాకేష్ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పిడుగుపాటు తండ్రి,కుమార్తెను బలిగొనడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాన్ని సర్కార్ అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.వారి మృతి పట్ల తీవ్ర సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# నేడు చేప పిల్లలను పంపిణీ

కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

పాతలింగాల పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంను ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ఉదయం 8గంటలకు ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అను బంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను బుధవారం ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటా సభ్యత్వం చేపట్టి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కిలి శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ప్రధాని నరేంద్రమోడీ హాయాంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సుమారు 200 మంది పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వీకరించిన్నట్లు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ, రేఖా సత్యనారాయణ, దోంతు జ్వాలా, మండల ప్రధాన కార్యదర్శి రాయల రమణ, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాజబోయిన గోపి తదితరులు తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# మండల విద్యుత్ ఏఈగా సుధాకర్‌రెడ్డి

కారేపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :



సింగరేణి మండల పరిధిలోని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా వేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి విధులు బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ డివిజనల్ టెక్నికల్ ఏఈ విధులు నిర్వహిస్తూ బదిలీపై సింగరేణి మండలానికి వచ్చారు. ఇటీవల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా పనిచేసిన భూక్యా విజయ్‌కుమూర్ జిల్లా విద్యుత్ స్టోర్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఏఈ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ఏలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇక్కడ గతంలో చేసిన అనుభవం ఉందని, అన్ని గ్రామాల్లో ఉన్న లైన్‌మ్యాన్‌లు, ఇతర సిబ్బంది సమన్వయం, సహకారంతో పకడ్బందీగా సేవలందియ్యడానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం భాగ్యనగర్‌తండా సబ్ స్టేషన్ పరిధిలో భాగ్యనగర్ తండా గ్రామానికి ప్రత్యేక ఫీడర్ చేయడానికి అన్ని పరిశీలించి నివేదిక పై అధికారులకు పంపుతామన్నారు.

# ఈదరకు పలు పార్టీల నాయకుల నివాళి



కారేపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం మాణిక్యారంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఈదర సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం జరిగిన దశదినకర్మకు పలు పార్టీలకు చెందిన నాయకులు హాజరై ఈదర సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ కార్యకర్తగా గ్రామ పంచాయితీ వర్కర్‌గా ఈదర సత్యనారాయణ చేసిన సేవలు మరచిపోలేనివన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సీపీఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు తుళ్ళూరి వెంకటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు తుళ్ళూరి వెంకటేశ్వరరావు (పతత్తిబాబు), కొత్తూరి రామారావు, ఈదర కోటేశ్వరరావు, దమ్మాలపాటి ప్రసాద్, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్నా), కర్నాటి భాస్కర్, కడియాల రాజు, సూర సుబ్బారావు, ఈదర సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నకిరేకల్ 23 ప్రభాతవార్త



నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, రాఘవరెడ్డి, చెవుగోని సైదులుగౌడ్, పోతుల రవి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మినారాయణ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో చోరికి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు
## రూ. 1 లక్షా 50 వేలు, 3 కిలోల వెండి స్వాధీనం
## ఆరుగురు అరెస్టు, రిమాండ్ తరలింపు



**సత్తుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**
జల్సాలకు అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలని ఓ ముఠాగా ఏర్పడి తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల్లో
దేవాలయాలను ఎన్నుకొని చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సత్తుపల్లి ఏసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా చేసిన ఛోరీల వివరాలను వెల్లడించారు. ఆంధ్రా రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా , నందిగామ మండలం, పెనుగంచిప్రోలు చుట్టుప్రక్కల గ్రామాల్లో నివశిస్తున్న యల్లబోయిన గోపి, అద్దంకి గురవయ్య, అద్దంకి శివ, ముంగి రాము, ముంగి కృష్ణ అలియాస్ కిట్టులతో పాటు మరో బాల నేరస్తుడు ముఠాగా ఏర్పడి చోరీలు చేస్తున్నారు. తె లంగాణలోని మధిర, బోనకల్లు, ఆంధ్రాలోని వత్సవాయి, అచ్చంపేట ప్రాంతాల్లోని దేవాలయాల్లో తలుపులు ప్రగలగొట్టి హుండీల్లో ఉన్నటువంటి నగలు, నగదులను చోరీ చేస్తున్నారని ఎసీపి తెలిపారు. ఆగస్టు 28న వేంసూరు మండలం, వెంకటాపురం గ్రామంలోని సత్తెమ్మ గుడిలో దొంగతనానికి పాల్పడటం జరిగింది. ఇదే మండలంలో కందుకూరు గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద దొంగతానికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారనే సమచారం పోలీసులకు అందించడంతో వేంసూరు ఎస్ఐ దొడ్డా వీర ప్రసాద్ ఆధ్వర్యంలో తన సిబ్బంది వెళ్లగా వీరిని చూసి పారిపోతుండగా అనుమానించి వారిని పట్టుకొని విచారించగా వారు ఎక్కడకెక్కడ దొంగతనాలు చేసిందన్నీ పోలీసులకు వివరించినట్లు ఏసిపి తెలిపారు. వారి నుండి కిరీటాలు, సూత్రాలు క రిగించగా రూ. 20 వేలు , హుండీలో దొంగలించిన నగదు రూ.1 లక్షా 50 వేలు, 3.3 కిలోల వెండి దొంగతానికి ఉపయోగించిన రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి ఆరుగురు నింధితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి రఘు చెప్పారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తు లింగయ్య, వేంసూరు ఎస్ఐ దొడ్డా వీర ప్రసాద్, పెనుబల్లి ఎస్ఐ వెంకటేష్, పోలీస్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి సిబ్బందికి రివార్డు అందించారని ఏసిపి రఘు తెలిపారు.

## మండలంలో పారిశుధ్య కార్యక్రమాలపై చర్యలు తీసుకోండి



**సత్తుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**
సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో శానిటేషన్, పారిశుధ్య, నీటి సరఫరా తదితర వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని 43వ మున్సిపల్ సమావేశంలో చైర్మన్ కూసంపూడి మహేష్ సూచించారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో బుధవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన సమావేశం జరగగా, ఈ సమావేశంలో 23 వార్డులలో శానిటేషన్ చేపట్టుట, పారిశుధ్యం మరియు నీటి సరఫరా, కుక్కల బెడదపై చర్చించి వీటిని అధికమించేందుకు పలు సూచనలు , సలహాలపై చర్చిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, వార్డు సభ్యులు దూదిపాల రాంబాబు, కంటె నాగలక్ష్మి, సలీమా ఖాతూన్, గ్రాండ్ మౌలాలి, చాంద్‌పాషా, సూరిబాబు , మేకల భవానీ, ఎ. విజయ నిర్మల, ఎ. రఘు, ఎండి సలీమా ఖాతూన్ తదితర కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ కమిషనర్ రవిబాబు , కార్యాలయ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

## రైతు వేదికలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన ఏఈఓలు

**కల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**




రాష్ట్రంలో అకస్మాత్తుగా వ్యవసాయ విస్తరణ అధికారుల సస్పెన్షన్‌పై నిరసనగా బుధవారం కల్లూరు మండల పరిధిలోని ఏడు రైతు వేదికలలో రైతు సేవలను నిలిపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏఈఓల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. పంట నమోదు సర్వే తదితర సేవలు చేయలేమంటూ సేవలను నిలిపివేయడంతో రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ చేసిందని, దీనిపై నిరసనగా బుధవారం చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, విశ్వనాథపురం, కల్లూరు, బత్తులపల్లి, రఘునాథగూడెం గ్రామాలలోని రైతు వేదికలలో బంద్ నిర్వహించడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఏఈఓలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం



**తల్లాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయస్వామి ప్రధాన ఆలయం చుట్టూ గ్రిల్స్ వేసే నేపథ్యంలో ఆర్థిక సహాయం అందించేందుకు గ్రామానికి చెందిన చావా నరసింహారావు, జయమ్మ దంపతుల కుమారుడు, ప్రవాస భారతీయుడైన చావా అమర్ చందు - స్వాతి దంపతులు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఆలయ కమిటి సభ్యులను, గ్రామ పెద్దలను కలిసి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రధాన మండపం చుట్టూ గ్రిల్స్ వేయటానికి కావాల్సిన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చావా నరసింహారావు, వారి కుమారులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వనిగండ్ల వెంకటేశ్వరరావు, మన్నేపల్లి రామారావు, చావా నాగేశ్వరరావు, కట్టా కృష్ణమూర్తి, ఆలయ అర్చకులు శ్రీనివాస రాజన్, ఆలయ కమిటి అధ్యక్షులు కట్టా రమాకాంత్, ప్రధాన కార్యదర్శి చావా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణి




**తల్లాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల వృద్దులకు దుప్పట్ల పంపిణీతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడే వారికి మందులను ఉచితంగా అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణను గ్రామ మాజీ సర్పంచ్‌లు ఓబుల సీతారామిరెడ్డి, ఉప సర్పంచ్ ముత్తారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి బాల శౌరి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, నాయకులు ధర్మసోత్ దశరథ్ నాయక్, బోణాసి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన



**పెనుబల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సౌజన్యంతో బుధవారం పెనుబల్లి జూనియర్ కళాశాలలో పోలూరి రాము జానపద బృందంచే హెచ్ఐవి ఎయిడ్స్‌పై కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పల్లె శుద్దులు, కళా రూపాల ద్వారా, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెచ్ఐవి ఎలా వస్తుంది.. రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.. 1097 టోల్ ఫ్రీ నెంబర్ విశిష్ఠత.. ఏఆర్‌టి మందుల ప్రాధాన్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, కండోమ్ ప్రాధాన్యత.. రక్తదానం ప్రాముఖ్యత తదితర అంశాలపై కళాకారులు ఆట పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, కళాశాల సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ రత్నాకర్, హెల్త్ సూపర్‌వైజర్ పొట్టెమ్మ, కళాకారులు పోలూరి రాము, కె. గురవయ్య, రాంబాబు, గుంటి గురవయ్య, ఆశా వర్కర్లు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బెనారస్ గురూజీ సాధు సంతు పాదయాత్ర



**కల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ శ్రీ కాశ్మీర శివాలయం నందు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో బెనారస్ గురూజీ వారి సాధు సంతు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు, బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ అధికారులకు సన్మానం



**కల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త**
కల్లూరు మండలంలో బాధ్యతలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులను బుధవారం ఘనంగా సన్మానించారు. కల్లూరు విద్యుత్ శాఖ అధికారిగా వెంకట్, పెద్దకోరుకొండి విద్యుత్‌శాఖ అధికారిగా రామిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన తిరుపతయ్య ఖమ్మం గణేష్ మామునూరు విద్యుత్‌శాఖ అధికారులుగా గత మూడు సంవత్సరాలుగా కల్లూరు మండలంలో పనిచేస్తూ బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాలకు పైగా పనిచేసిన విద్యుత్ అధికారులు ప్రజల మన్ననలు పొందారని, నూతనంగా కల్లూరు మండలంలో బాధ్యతలు చేపట్టిన విద్యుత్‌శాఖ అధికారులకు పెద్దకోరుకొండి, కల్లూరు కార్యాలయాల సిబ్బంది వారికి బొకేలు, పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలుకుతూ సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి సరుకులు అందజేసిన పర్రె



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఇల్లెందు పట్టణంలోని 7వ వార్డుకు చెందిన కాటిక సాంబశివరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడి కుటుంబానికి కర్మల నిమిత్తం మాజీ వార్డు కౌన్సిలర్ పర్రె స్వర్ణలత-శ్రీనివాస్ బియ్యం, మంచినూనె ఇతర సరుకులను వితరణగా అందజేశారు. మృతుడు సాంబశివరావు మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేద కుటుంబం కావడంతో తనకు తోచిన సహాయాన్ని అందజేశానని పర్రె శ్రీనివాస్ అన్నారు. సాంబశివరావు ఆత్మకు శాంతి కలగాలని ఆ కుటుంబానికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శారదా, శ్యామ్, శ్రీనివాస్ ఉన్నారు.

## బాణాసంచా దుఖాణాదారులు నిబంధనలు పాటించాలి: డీస్పీ



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): దీపావళి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేయబోతున్న బాణాసంచా దుఖాణాల యజమానులు నిబంధనలకు అనుగునంగా దుఖాణాలను ఏర్పాటు చేయాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇల్లెందు, టేకులపల్లి మండలాలలో బాణాసంచా దుఖాణాలను ఏర్పాటు చేయబోయే వారితో సమావేశాన్ని నిర్వహించారు. బాణాసంచా దుఖాణాల ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రతి దుఖాణాదారుడు ఫైర్‌సేఫ్టీ పాటించాలని నిబంధనల మేరకే దుఖాణాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దుఖాణాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి సిఐ పాల్గొన్నారు.

## చైతన్య పార్థీవదేహానికి నివాళి

కూసుమంచి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త) : గంగబండతండా గ్రామంలో మంగళవారం ఆత్మహత్య చేసుకున్న వడిత్యా చైతన్య పార్థీవదేహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. చైతన్య మృతిపట్ల పార్టీ జిల్లా నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్టే గురువయ్య పూలమాలలు చేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు బుస్స మాధవరెడ్డి, యువజన నాయకులు బెల్లంకొండ శరత్, గుండ దామోదర్‌రెడ్డి, అంతోటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి : ఏవో

కూసుమంచి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త) : వరిసాగు చేసే రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించి, బ్యాక్టీరియా ఎండాకు తెగులుపట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ఏవో రామడుగు వాణి సూచించారు. బుధవారం మండలంలోని రాజుపేటలో ఎండాకుతెగులు, కంకినల్లి ఆశించిన పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో వచ్చే ఎండాకు తెగులు రాకుండా ఉండలంటే నత్రజని చల్లడం ఆపివేయాలన్నారు. పొలంలో పాత నీరు తీసివేసి, కొత్తనీరు పెట్టుకోవాలని సూచించారు. సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు కంచర్ల జీవన్‌రెడ్డి పరామర్శ



కూసుమంచి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త) : ఇటీవల కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో అనారోగ్య కారణాలతో మరణించిన దాట్ల ముత్తమ్మ, సంఘబత్తుల భిక్షమయ్యరెడ్డి కుటుంబాలను మండల కాంగ్రెస్ నాయకులు కంచర్ల జీవన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల సభ్యులకు సహాయంగా చెరో 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కణతాల నాగయ్య, కైరంకొండ వెంకటేశ్వర్లు (డాక్టర్) దాట్ల కమలమ్మ, పడిశాల మైసయ్య, శేఖర్‌రెడ్డి, జిల్లపల్లి ఉప్పయ్య, పడిశాల వినయ్, వేముల కమికుమార్ పాల్గొన్నారు.

## గుండాల మండల సమస్యలను పరిష్కరించాలి



గుండాల, (ప్రభాతవార్త): గుండాల మండలంలో నెలకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని గుండాల మండల ఎంపీపీ ముక్తి సత్యం, మాజీ సర్పంచ్ కోరం సీతారాములు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎమ్మెల్యేను కలవడంత పాటుగా మండలంలోని పోతిరెడ్డిగూడెం, లక్ష్మిపురం, యాపలగడ్డ, గుండాల, మోదులగులగూడెం, నడిమిగూడెం, తూర్పాక గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. గెలవ గ్రామంలో ఉరవ చెరువును అభివృద్ధి చేయాలని విన్నవించారు. అదే విధంగా గుండాల ప్రభుత్వ కళాశాల ప్రహారీగోడను నిర్మించాలని, కళాశాల అభివృద్ధికి నిధులను కేటాయించాలని కోరారు. అదే విధంగా మెయిన్‌రోడ్ సైడ్ ఏర్పాటు చేసి మండలాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎట్టి రాంబాబు, పాయం నాగేశ్వర్‌రావు, పాయం నాగేశ్వర్‌రావు, ప్రసాద్, చింతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):



నవంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి వర్గ నేత ఆవునూరి మధు, రాష్ట్ర నాయకులు జె.సీతారామయ్య, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భూమి, భుక్తి ఈ దేశ విముక్తి కోసం అనేక మంది తమ ప్రాణాలను అర్పించారని వారిని స్పరిస్తూ వంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు సంస్మరణ సభలను నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. దేశంలో భూమి సమస్య తీవ్రంగా ఉన్న క్రమంలో సమస్యను పరిష్కరించే క్రమంలో అనేక మంది విప్లవ నాయకులు తమ ప్రాణాలను ప్రణంగా పెట్టి రక్తమోడి సమస్యలను పరిష్కరించారన్నారు. భూ స్వాముల చేతిలో ఉన్న భూములను ప్రజలకు అందజేయాలనే ఆశయంతో ఈ ఉద్యమాలు కొనసాగించారన్నారు. ఈ క్రమంలో ఎన్నో బూటకపు ఎన్‌కౌంటర్లలో ఎంతో మంది అసువులు బాసారన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా సత్వర పరిష్కారానికై పోరాటాలను నిర్వహించరన్నారు. నాటి అమరవీరుల స్మృతులను గుర్తు చేసుకునేందుకు ఈ సంస్మరణ సభలు ఎంతగానో దోహదపడుతాయని ఫలితంగా వారి ఆశయాల సాధనకు నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. నవంబర్‌లో కాచనపల్లి, అశ్వాపురంలో సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అమరవీరుల స్థూపాల వద్ద ఎర్రజెండాలను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, కె.సారంగపాణి, మోకాల రమేష్, కొండపల్లి శ్రీనివాస్, ఉపేందర్, మోహన్‌రావు, నూనేశ్వర్‌రావు, రేసుక్రిస్తు, మోతీలాల్, ఇర్పా రాజేశ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## నేటి సిపిఎం మండల సభను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త): ఈ నెల 24వ తేదీన ఉదయం 10గంటలకు నేలకొండపల్లి మండల సిపిఎం పార్టీ 9వ మండల మహసభ మూటాపురం గ్రామంలోని అమరజీవి చావా లెనిన్‌బాబు నగర్ నందు జరుగుతుందని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ మహసభల కోసం మూటాపురం గ్రామాను అందంగా ముస్తాబు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ మహసభకు ముఖ్యఅతిధిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, చింతలచెరువు కోటేశ్వరరావు, గుడవర్తి నాగేశ్వరరావు హజరౌతారని ఆయన చెప్పారు. ఈ మహసభలో గత మూడేళ్ళగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు, ఫలితాల పై మండల కమిటి రూపొందించిన ముసాయిదాను విడుదల చేస్తారని ఆయన చెప్పారు. రాభోయే మూడేళ్ళ కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మహసభను పురస్కరించుకుని దాదాపు 15వందల మంది పార్టీ కార్యకర్తలు, నాయకులతో భారీ బహిరంగసభ, ర్యాలీ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ మహసభ, ర్యాలీలో సిపిఎం శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, ఇంటూరి అశోక్, గుగులోత్ వీరునాయక్ పాల్గొన్నారు.

## యాదవ సంఘం నేత గోవిందరావు మృతి

నేలకొండపల్లి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):



అఖిల భారత యాదవ సంఘం నాయకులు, రిటైర్ట్ ఉద్యోగి చంద్రకాని గోవిందరావు (73) బుధవారం అనారోగ్యంతో బైరవునిపల్లి గ్రామంలో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే అఖిల భారత యాదవ మహసభ జిల్లా గౌరవాధ్యక్షుడు, డిసిసిబి డైరక్టర్ మేకల మల్లిభాబుయాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షుడు చిత్తూరి సింహాద్రియాదవ్ మృతుడు చంద్రకాని గోవిందరావు భౌతికకాయంను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు చంద్రకాని గోవిందరావు భౌతికకాయంకు నివాళులు అర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే.ఫతేమహ్మద్, యాదవ సంఘం నాయకులు మల్లెబోయిన శ్రీనివాస్, కనకబండి రమేష్, చంద్రకాని మధు, కనకబండి కనకరాజు, నూక చిన్ననాగయ్య, మరికంటి రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వ్యవసాయ డీలర్లకు దేశీ ధృవపత్రాల పంపిణీ

## - పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*

వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన డీలర్లు తప్పనిసరిగా డిప్లమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ దేశీ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు., బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదికలో ఏడవ బ్యాచ్ దేశీ సభ్యుల ధృవపత్రాల పంపణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పరిధిలో 40 మంది వ్యవసాయ అనుబంధ రంగాల డీలర్లకు దేశీ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. వీరందరూ 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు., దీనిలో భాగంగా 7వ బ్యాచ్‌లో జిల్లాలోని 40 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యాపారం చేస్తున్న వారికి దేశీ పేరుతో 12 నెలల డిప్లమా కోర్సు నిర్వహి స్తునర్నామన్నారు. వ్యవసాయ శాఖలో పనిచేసిన అనుభవజ్ఞులైన అధికారులు, శాస్త్రవేత్తలతో వారానికి



ఒకరోజు చొప్పున 48 వారాల శిక్షణ ఇస్తున్నామన్నారు. వాతావరణ పరిస్థితులు గురించి భూసార పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను, నీటి యాజమాన్యం గురించి సభ్యులకు కలెక్టర్ వివరంగా తెలిపారు., దేశీ సభ్యులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతాంగానికి తెలియపర్చి సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఏవో బాబురావు, రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ డేవీడ్ జయరాజు, ఏవోలు దీపక్, రాజేశ్వరి, టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్‌లు పాల్గొన్నారు.

# ఇద్దరు మావోయిస్టు మిలిషియా సభ్యులు అరెస్టు

### -ఇద్దరి వ్యక్తుల నుండి 50 మీటర్ల కార్‌డెక్స్ వైరు, నగదు స్వాధీనం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో మిలేషియా సభ్యులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 50 మీటర్ల కార్‌డెక్స్ వైరును, రూ.11,500 నగదును పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దుమ్ముగూడెం సీఐ అశోక్ బాబు ఆదేశాలతో ఎస్సై వెంకటప్పయ్య, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఈ కాయ్



సి బ్బందితో దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం గ్రామ శివారులో పెద్ద బండి రేవు గ్రామానికి వెళ్లే ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు బుధవారం చేపట్టారు. ఇద్దరు వ్యక్తులు రెండు తెల్లటి సంచులు తీసుకొని పెద్ద బండిరేవు గ్రామంవైపు అనుమానస్పదంగా వెళ్తుండగా పోలీసులకు కనిపించారు. వారు ఇద్దరిని అపి వివరాలు సేకరించగా పొడియం కమ్లు(రాజ్‌కుమార్), మడకం సోంబారు గంపూరు గ్రామం గంగళూరు పోలీస్ స్టేషన్ పరిధి బీజాపూర్ జిల్లా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయగా సుమారు 50 మీటర్ల కార్‌డెక్స్ వైర్ గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. వారిద్దరు నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ గంపూరు ఆర్పీసీలో మిలిషియా సభ్యులుగా పనిచేస్తున్నారని, గంగుళురు ఏరియా సెక్రటరీ అయిన మొడియం దినేష్(డివిసీఎం) ఆదేశాలతో గంపూర్ ఆర్పీసీ మిలిషియా కామేండర్ మొడం వేదతో కలిసి పేలుడు పదార్థాల కొనుగోలు కొరకు దినేష్ ఇచ్చిన రూ.20వేల నగదును తీసుకొని సుమారు నెల రోజుల క్రితం కుక్కునూరు గ్రామం వచ్చినట్లు తెలిపారు. ఆ గ్రామ సమీపంలోనే మిర్చితోటలలో కూలి పనులు చేసుకుంటూ ఉండగా 22.10.2024 మంగళవారం రోజున మొడం వేద కార్‌డెక్స్ వైర్లను తీసుకువచ్చి వీరిద్దరికి వైర్లు ఇచ్చి మొడియం దినేష్‌కు ఇవ్వమని తెలిపాడని, అట్టి వైర్లను బుధవారం ఉదయం కుక్కు నూరు నుండి ఛత్తీస్‌ఘఢ్‌లో ఉన్న గంగుళురు ఏరియా కమిటీ సెక్రటరీ మొడియం దినేష్‌కు ఇవ్వడానికి వెళుతున్నట్లు వారు తెలిపారు. దీంతో ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి కాం ్డెక్స్ వైర్లు, రూ.11,500 నగదు స్వాధీన పరుచుకొని వారిద్దరిని అదు పులోకి తీసుకొని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఎ స్సై గణేష్ మిలిషియా సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వెలుగుమట్ల అర్బన్ పార్క్‌కు సందర్శకులు పెంచేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

వెలుగుమట్ల అర్బన్ పార్కుకు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, వెలుగుమట్ల అర్బన్‌పార్క్‌ను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి పరిశీలించారు. కమాండర్‌జీపులో సుమారు 4కిలోమీటర్ల మేర పరిధి



గల వెలుగుమట్ల అర్బన్ పార్కులో ప్రయాణించి గోల్డెన్ ఓరియల్ టవర్ ఎక్కి పార్క్, చుట్టుపక్కల కలెక్టర్ పరిశీలించారు.ప్రతిరోజు పార్కుకు ఎంత మంది సందర్శకులు వస్తున్నారని, ఎంత ఆదాయం సమకూరుతుంది, పార్క్ నిర్వహణకు అవుతున్న ఖర్చు మొదలగు వివరాలను జిల్లా అటవీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పార్క్‌లో ఉన్న సౌకర్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో యోగాషెడ్, పిల్లల ఆట స్థలం, రాశీ,కార్తీక నక్షత్ర వనం, ఓపెన్‌జిమ్, ల్యాండ్‌స్కేప్, గార్డెన్, బటర్‌ప్లై గార్డెన్, పాండ్, సైక్లింగ్ షెడ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, వాచ్ టవర్‌లను సరిగ్గా వినియోగిస్తూ సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వెలుగుమట్ల అర్బన్‌పార్క్‌ను ప్రభుత్వ పాఠశాలల పిల్లలు సందర్శించి ఆహ్లాదంగా గడిపేలా కార్యక్రమం తయారుచేస్తామన్నారు. పార్క్‌కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక తయారుచేయాలన్నారు. సైక్లింగ్, ఓపెన్‌జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి పెంచాలన్నారు. బస్టాప్ నుంచి వెలుగుమట్ల అర్బన్‌పార్క్ వరకు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్, ఎఫ్‌డిఓ వి.మంజుల, ఎఫ్ఆర్ఓ జి.నాగేశ్వరరావు,ఖమ్మం టాస్క్‌ఫోర్స్, ఎఫ్ఆర్ఓ పి.శ్రీనివాస్‌రావు, టిం మెంబర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**

**పాఠశాల అభివృద్ధి పనుల బిల్లులు చెల్లింపుకు చర్యలు**

**అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్



అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 955 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టగా 801 పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయని 147 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయని, పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో డిఎంఎఫ్‌టి క్రింద నిధులు అందుబాటులో ఉన్నాయని పనుల పురోగతి ప్రకారం వెంట వెంటనే బిల్లులు చెల్లింపు పూర్తి చేస్తామని అన్నారు. అమ్మ అదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి ఎంపిడివోల దగ్గర నిధులు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో సమీక్షలు నిర్వహించి అభివృద్ధి పనులకు సంబంధించిన చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాల్లో పాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు, ఎన్ని పనులు పూర్తి చేశాము, చెల్లింపులు ఎన్ని జరిగాయి, మొదలగు అంశాలను ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని ఎంపిడీవోలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే పనుల కోసం 12 కోట్ల 28లక్షల విడుదల చేయగా ఇప్పటి వరకు 6కోట్ల 49లక్షల రూపాయల చెల్లింపు చేయడం జరిగిందని, 4కోట్ల 49లక్షల వరకు ఎంపిడివోలు వద్ద అందుబాటులో ఉన్నాయని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 49లక్షల నిధులు అందుబాటులో ఉన్నా యని అధికారులు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మండలాల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై సమీక్షించి, పనులు త్వరగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ.శ్రీనివాస్, విద్యాశాఖ ప్రాజెక్ట్ అధికారి రామకృష్ణ, అధికారులు ఎంపిడివోలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ శాఖల ఈఈ, డిఈ, ఏఈలు పాల్గొన్నారు.

# మాయమైన పైపులపై విచారణ

**ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌సి కృపాకర్ రెడ్డి ఆదేశాలు**

**విచారణ అధికారిగా ఎస్సీ నరేందర్‌రెడ్డి**

**వార్త కథనాలకు స్పంధన**

*సత్తుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఇంట్రా విలేజ్ పథకం కింద గ్రామాల్లో ప్రజలకు ౹ తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆనాడు నాణ్యమైన పీవిసి సుధాకర్ పైపులు 8, 10, 12,14 అంగులాల మందం కలిగిన 20 అడుగుల పొడవుగల పైపులు ఇబ్బడి ముబ్బడిగా తయారీ కంపెనీ నుండి ఇక్కడికి తరలించడం జరిగింది. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మిగిలిన పైపులు నిల్వ ఉంచిన ప్రాంతం పైపుల మాయమైన సంగతి గమనించి వార్త దినపత్రికలో ప్రచురితం చేసేంత వరకు సంబంధితశాఖ అధికారులెవరూ స్పందించకపోసరికి ఆ శాఖ తీరుపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించకుండా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో దొంగల పాలై మాయమయ్యాయని ఇట్టి విలువైన పైపుల మాయం వెనుక సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్ ప్రమేయం కొటొచ్చినట్లు కనిపిస్తుందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పైపుల పథకం జరిగిన దాదాపు నాలుగేళ్లు గడుస్తున్నా పైపుల నిల్వ, ఎన్ని పైపులు వాడారు ? ఎన్ని రికార్డు చేశారు. ఎన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించారు అనే విషయం దిక్కు దివానం లేకుండా పోయిందని ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి.

వేంసూరుకు 16 వేల పపులు :

వేంసూరు మండలంలో 35 గ్రామాల్లో ఈ పథకం కింద 101. 594 కిలో మీటర్లు వేయడానికి మంజూరైనాయి. ఇందులో 97 కిలోమీటర్ల చొప్పున



కిలోమీటరకు 166 పైపులు లెక్కతో వేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ లెక్కన ఇంకా 4.5 కిలోమీటర్లకు మిగిలిన 742 పైపులు ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్సి ఉంది. కానీ ఇప్పుడు నిల్వ ఉన్న ప్రదేశంలో కేవలం 51 పైపులు మాత్రమే మిగిలి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన 691 పైపులు మాయమైనట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఏళ్లు గడుస్తున్న ప్రభుత్వ ఆస్తులు స్వాధీనం చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

**విచారణ అధికారిగా ఎస్ఇ నరేందర్‌రెడ్డి :**

విలువైన ప్రభుత్వ ఆస్తులు ఆదృశ్యమైయ్యాయని వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో హైదరాబాదు గ్రామీణ నీటి పారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి స్పందించి ఎట్టకేలకు ఈ పైపుల మాయం పట్ల సమగ్ర విచారణ జరిపి నివేధిక అందించాలని విచారణ అధికారిగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ నరేందర్‌రెడ్డిని నియమించినట్లు బుధవారం ప్రభాతవార్తకు చె ప్పారు. పై మండలానికి యలార్ట్ అయిన పైపులు ఎన్ని ఉపయోగించారు ? ఎన్ని మిగిలినవి ? ఎన్ని కిలోమీటర్ల మేర పైపులు రికార్డు అయ్యాయి ? తదితర వివరాలతో పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేధిక ఇవ్వాల్సిందిగా ఎస్ఈని ఆదేశించినట్లు కృపాకర్‌రెడ్డి తెలిపారు.